# 8 నుంచి జిల్లాలో ఉచిత ఇసుక సరఫరా

-మూడు స్టాక్ పాయింట్ల నుంచి వినియోగదారులకు అందించే ఏర్పాట్లు -కొత్తవలస, డెంకాడ, బొబ్బిలి గ్రోత్‌సెంటర్ స్టాక్‌యార్డుల నుంచి సరఫరా -ఉచిత ఇసుక సరఫరాకు మార్గదర్శకాలు ఖరారు



**విజయనగరం బ్యూరో, జూలై 6, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వినియోగదారులకు జూలై 8వ తేదీ సోమవారం నుంచి ఉచితంగా ఇసుక సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. జిల్లాలో ఇసుక రీచ్‌లు లేనందున శ్రీకాకుళం, మన్యం జిల్లాల నుంచి ఇసుకను తీసుకువచ్చి కొత్తవలస, డెంకాడ మండలం పెదతాడివాడ, బొబ్బిలి గ్రోత్‌సెంటర్ తదితర ప్రాంతాలలో వున్న మూడు స్టాక్ యార్డులలో నిల్వచేసి వుంచడం జరిగిందన్నారు. అక్కడి నుంచి జిల్లాలో ఇసుక అవసరమైన వారికి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలోని మూడు స్టాక్ యార్డుల్లో ప్రస్తుతం 92 వేల టన్నుల ఇసుక అందుబాటులో వుందని చెప్పారు. కొత్తవలసలో 11,805 టన్నులు, డెంకాడలో 9,756 టన్నులు, బొబ్బిలిలో 72,466.5 మెట్రిక్ టన్నులు ప్రస్తుతం సరఫరాకు సిద్ధంగా వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఇసుక యార్డులకు ఇతర ప్రాంతాల నుంచి ఇసుక తరలించి తీసుకు వచ్చేందుకు అయ్యే నిర్వహణ వ్యయాన్ని మాత్రమే వసూలు చేస్తూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఇసుక సరఫరా చేస్తోందని కలెక్టర్ చెప్పారు. ఇసుక సరఫరాపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన జరిగింది. జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, సెబ్ ఎస్పీ అస్మా ఫర్హీన్, మూడు డివిజన్ల ఆర్.డి.ఓ.లు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో ఉచిత ఇసుక సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్గదర్శకాలను రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిప్రకారం

– ఈ యార్డుల ద్వారా ఒక వ్యక్తికి రోజుకు 20 టన్నుల మేరకు మాత్రమే ఇసుక సరఫరా చేస్తారు. వినియోగదారులు యార్డుల నుంచి ఇసుక తీసుకువెళ్లేందుకు రవాణా ఏర్పాట్లు తమంతట తాముగా ఏర్పాట్లు చేసుకోవలసి వుంటుంది. రవాణాశాఖ నిర్ణయించిన ధరల మేరకు మాత్రమే వాహనాల యజమానులు ఇసుక రవాణా ఛార్జీలను వినియోగదారుల నుంచి వసూలు చేయవలసి వుంటుంది. అంతకుమించి అధికంగా వసూలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

– జిల్లాలో ఏర్పాటు చేసిన స్టాక్ యార్డుల ద్వారా జూలై 8వ తేదీ నుంచి ఇసుక సరఫరా మిగతా 2లో




నేటి దినపత్రిక **సూర్య** ఉత్తరాంధ్ర

www.suryaa.com

ఆదివారం 7-7-2024 పేజీలు 7

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం | విజయనగరం శ్రీకాకుళం


# విశాఖ వైసీపీకి దిక్కెవరు?









- 'అధ్యక్ష' బాధ్యతలు మోయడానికి వెనకాడుతున్న నేతలు
- చక్రం తిప్పి కనపడని సమన్వయ కర్తలు
- ఉత్తరాంధ్రాలో కూడా తీవ్ర నిరసనలు

**విశాఖపట్నం, జూలై 6, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైసిపి పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఘోర పరాజయం చవిచూసింది. వైనాట్ 175 అంటూ 175 సీట్లు గెలుస్తామని భీరాలు పలికిన వైసిపి అధినేత జగన్‌కు పరాభావం ఎదురైంది. కూటమి దాటికి పార్టీ కుప్పకూలిపోయింది. మహా మహులు ఓడిపోయారు. కేవలం 11 అసెంబ్లీ సీట్లు మాత్రమే దక్కించుకుంది. దీంతో వైసిపి నేతలు, కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలోనికి వెళ్లిపోయారు. ఈ ప్రభావం రాష్ట్ర మంతటా ఉంది. అయితే విశాఖ జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. విశాఖ జిల్లాలలో పార్టీ పూర్వ వైభవం కోసం అధిష్టాణం ఎంత ప్రయత్నిద్దామన్నా వారికి ఆసరా దొరక్కుండా పోయింది. ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జిగా విశాఖ వైసిపి పార్టీ కార్యాలయంలో కూర్చోని చక్రం తిప్పిన వైవి సుబ్బరెడ్డి కూడా ఇప్పుడు కనపడటం మానేశారు. కేవలం ఆయన ఫోన్‌లలో మాత్రమే నాయకులకు సూచనలు చేస్తున్నారు. కార్యకర్తలకు అసలు కనిపించకుండ పోయారు. దీంతో విశాఖ వైసిపి అధ్యక్ష పదవికి నూతనంగా ఎవరిని నియమించాలన్న అంశంపై ఇప్పుడు చర్చ జరుగుతుంది. ప్రస్తుతం పార్టీ అధ్యక్ష పదవిలో ఉన్న కోలా గురువులు వల్ల లాభం మిగతా 2లో

# డీసీసీబీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం బ్యూరో, జూలై 6, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) అభివృద్ధికి అన్నివిధాలా సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. బ్యాంకు సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, నాబార్డు సహకారంతో డిసిసిబి ఏర్పాటు చేసిన రెండు సంచార వాహనాలను, శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా బ్యాంకు ఆవరణలో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంతో పోలిస్తే గత పదేళ్లుగా సహకార బ్యాంకు ఎంతో అభివృద్ధి సాధించిందని ప్రశంసించారు. బ్యాంకు సేవలు ప్రజలకు చేరువ అయ్యాయన్నారు. నిరక్షరాశు ్యలైనప్పటికీ వేలాది మంది రైతులకు సహకార బ్యాంకులు ఎంతో విలువైన సేవలను అందిస్తున్నాయని అభినందించారు. బ్యాంకు ఇస్తున్న రుణాల సంఖ్య సంతృప్తికరంగా ఉందని, డిపాజిట్లను పెంచాల్సి ఉందని, దానికి తమవంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ప్రోత్సహిస్తామని చెప్పారు. జిల్లాలో ప్రారంభమైన ఎఫ్‌పిఓలు ఇతర జిల్లాలకు మార్గదర్శకంగా నిలవాలని కోరారు. ప్రతీ మండలంలో డిసిసిబి బ్యాంకు శాఖను ప్రారంభించేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు. విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, రైతులకు ఎంతగానో మిగతా 2లో

# పూరీకి పరుగులు తీసిన ప్రత్యేక రైలు

## జెండా ఊపిన ఎంపీ శ్రీ భరత్



**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** జగన్నాథ స్వామి రథయాత్ర శుభ సందర్భంగా పూరీకి వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలు శనివారం ప్రారంభమైంది. విశాఖపట్నం రైల్వే స్టేషన్ నుండి విశాఖపట్నం-పూరీ రథయాత్ర ప్రత్యేక రైలును పార్లమెంటు సభ్యుడు శ్రీభరత్ మతుకుమిలి జెండా ఊపి ప్రారంభించారు. విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్, వాల్తేరు రైల్వే ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ ఈ ప్రత్యేక రైళ్ల ద్వారా భక్తులు పూరీకి హాయిగా ప్రయాణించి ఎలాంటి ఆందోళనలు లేకుండా పవిత్ర రథయాత్ర ఉత్సవాల్లో పాల్గొనేందుకు వీలు కల్పిస్తున్నామన్నారు. ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడంలో వందేభారత్ వంటి హై-స్పీడ్ సేవలను ప్రవేశపెట్టడంలో, ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడంలో భారతీయ రైల్వేలు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. పవిత్ర రథయాత్ర కోసం ఈ ప్రత్యేక రైలు సర్వీసులను ప్రవేశపెట్టడం పట్ల ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిబంధనలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైల్వే అధికారులు మాట్లాడుతూ వాల్తేర్ డివిజన్‌లోని విశాఖపట్నం,

గుణుపూర్ మరియు జగదల్‌పూర్‌తో సహా వివిధ ప్రాంతాల నుండి పూరీకి 315 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నామన్నారు.

## వీఎంఆర్‌డీఏ కమిషనర్‌గా
# రవీంద్ర బాధ్యతల స్వీకరణ

**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా వి. రవీంద్ర శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ ఈ పోస్టులో జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున కొనసాగారు. ఆయన బదిలీ తర్వాత ఖాళీగా ఉన్న ఈ పోస్టులో వీఎంఆర్‌డీఏ జాయింట్ కమిషనర్‌గా ఉన్న రవీంద్రకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయన శనివారం మెట్రో కమిషనర్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీఎంఆర్‌డీఏ కార్యదర్శి డి. కీర్తి, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ హరిప్రసాద్, ఫారెస్టు అధికారి శాంతి స్వరూప్, చీఫ్ మిగతా 2లో



# సంతృప్తినిచ్చిన సురభి ప్రదర్శనలు

-భానోదయ నాట్యమండలి అధినేత నాగబాబు
-విజయవంతమైన బాదంగీర్ సాయి ప్రయత్నం




**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** రంగసాయి నాటక సంఘం సంఘం ఆధ్వర్యంలో జూన్ 29 నుంచి జూలై 5 వరకు విశాఖపట్నం కళాభారతి ఆడిటోరియంలో పద్మశ్రీ సురభి బాబ్జి కళా ప్రాంగణం నందు జరిగిన శ్రీ భానోదయ నాట్యమండలి సురభి నాటక వారోత్సవాలు విజయవంతంగా ముగిశాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఏయూ రంజని గెస్ట్ హౌస్‌లో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భానోదయ నాట్యమండలి అధినేత ఆర్ నాగబాబు, ఎన్ఎన్ఆర్, మిగతా 2లో

## మైనర్ బాలికపై కత్తితో దాడి చేసిన యువకుడు

-బాలిక అక్కడికక్కడే మృతి
-కత్తితో దాడి చేసి యువకుడు పరారీ



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 6, మేజర్‌న్యూస్:** జిల్లాలో గల రాంబిల్లి మండలం కొప్పు గుండు పాలెం లో 9వ తరగతి చదువుతున్న బద్ది దర్శిని.ట14ఊ సంవత్సరాలు అనే బాలికపై సురేష్ అనే మిగతా 2లో

# ఆదర్శవంతుడు జగ్జీవన్ రామ్

## ఘన నివాళులు అర్పించిన ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** చిరస్మరణీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని విశాఖ లోక్ సభ సభ్యులు ఎం శ్రీ భరత్ అన్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధులు బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి శ్రీ భరత్ , బాబ్జి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ ఆయన స్వతంత్రానికి పూర్వం స్వతంత్రం అనంతరం చేసిన సేవలు చిరస్మరణీయమని మిగతా 2లో

## రోడ్డు భద్రతా నియమాలు పాటించండి
# సురక్షితంగా ఇంటికి చేరుకోండి

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపునాయుడు



**అనకాపల్లి, జూలై 6, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాలు మేరకు పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది అనకాపల్లి నెహ్రూ చౌక్ వద్ద రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వినూత్నంగా అవగాహన కల్పిస్తూ నియమాలు పాటించిన వాహనదారులకు గులాబీలు ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు మాట్లాడుతూ అనకాపల్లి పట్టణ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటిస్తూ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రమాదాలకు గురై, ఎక్కువమంది ప్రాణాలు కోల్పోవడం, క్షతగాత్రులు అవ్వడం జరుగుతుందని తెలిపారు. కుటుంబ యజమాని, యువత, మరి ముఖ్యంగా విద్యార్థులు రోడ్డు ప్రమాదాలలో మరణిస్తే ఆకుటుంబానికి



హెల్మెట్ ను ధరించి ప్రయాణం చెయ్యాలని తెలిపారు. మరి ముఖ్యంగా యువత ద్విచక్రవాహనాలను నిర్లక్ష్యంగా, అతివేగంగా నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ తీరని నష్టం జరుగుతుం దని వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించని వాహనదారులకు, పోలీస్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేసి హెల్మెట్ లేనివారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుం దని తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహన దారుడు వాహనాన్ని నడిపేటప్పుడు తన ప్రాణాన్నే కాకుండా తన కుటుంబ సంక్షేమాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని వాహనాన్ని నడపాలని, దీనికి సంబంధించిన భద్రత మార్గదర్శ కాలను తు.చ తప్పకుండా పాటించాలని, హెల్మెట్ ను మిగతా 2లో

## సరసమైన ధరలకే
# నిత్యవసర సరకులివ్వాలి



**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** ప్రజలపై ఆర్థిక భారం పడకుండా సరసమైన ధరలకే నిత్యవసర సరకులైన పంచదార, బియ్యం, పప్పుదినుసులను విక్రయించాలని జిల్లాలోని ట్రేడర్లు, హెూల్ సేల్, రిటైల్ వ్యాపారులకు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలకు లోబడి స్టాక్ నిల్వలను ఉంచాలని, పరిమితికి మించి నిల్వలు ఉంచరాదని చెప్పారు. బియ్యం, పంచదార, పప్పుదినుసుల ధరల నియంత్రణ, అదుపుపై సమీక్షించి మార్గదర్శకాలు జారీ చేసే నిమిత్తం సివిల్ సప్లై, మార్కెటింగ్, వర్తకులతో శనివారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఆయన సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలను వివరించారు. ఇటీవల కాలంలో బియ్యం, పంచదార, పప్పుదినుసల ధరలు క్రమంగా పెరుగుతున్నాయని, ఈ పరిణామంతో ప్రజలపై మిగతా 2లో

# కక్ష సాధింపులకే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం

- మహిళలకు ఇచ్చిన హామీల అమలు ఎప్పుడు ?
-మహిళలకు నెలకు రూ.1,500, ఫ్రీ బస్సు ప్రయాణం, 3 సిలిండర్లు ఎప్పుడిస్తారు?



**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారో చెప్పాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు. 18-60 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు హామీల అమలుపై దృష్టి సారించాలని సూచించారు. విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో ఆమె శనివారం మీడియాతో మాట్లాడారు. ఇంకా ఆమె ఏమన్నారంటే..!

**హామీల అమలుకు కార్యాచరణ ఏదీ?**

జగనన్న అమలు చేసిన పథకాలు, హామీల కంటే కూటమి నేతలు ఎక్కువ ఇస్తామని హామీ ఇస్తే ప్రజలు నమ్మి ఓట్లేశారని వరుదు కళ్యాణి అన్నారు. ఏడాదిన్నర ముందే చంద్రబాబు సూపర్ సిక్స్ అని పథకాలు మేనిఫెస్టో పెట్టి ప్రజల్లోకి తీసుకెళ్లారన్నారు. మహిళలు నమ్మరేమో అని బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ ఇంటింటికీ వెళ్లి మహిళలకు బాండ్ పేపర్లు కూడా ఇచ్చి నమ్మించారన్నారు. జగనన్న 99 శాతం హామీలు అమలు చేసినా కూడా ఇంకొంచం ఎక్కువ ఇస్తామని చెప్పారనే కారణంతో వాళ్లను నమ్మి ఓట్లేశారన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకారాలు అయ్యి నెల కావస్తోందని, ఈ పరిస్థితుల్లో మహిళల కోసం ఇచ్చిన హామీల అమలుకు ఇంత వరకు మిగతా 2లో

# 8 నుంచి జిల్లాలో ఉచిత ఇసుక సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

చేస్తారు. యార్డులు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ఇసుక యార్డులు తెరచి వుంటాయని, ఆ సమయాల్లో వినియోగదారులు ఇసుక తీసుకువెళ్లవచ్చున్నారు.

– శ్రీకాకుళం, మన్యం తదితర ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌ల నుంచి యార్డులకు ఇసుక త్రవ్వి, తరలించడం కోసం అయ్యే రవాణా, హేండ్లింగ్ చార్జీలను మాత్రమే వినియోగదారుల నుంచి వసూలు చేస్తారు. యీ ఛార్జీలు టన్నుకు రూ.605 నిర్ణయించడం జరిగింది. యీ చార్జీలను స్టాక్ యార్డుల వద్ద డిజిటల్ రూపంలో యు.పి.ఐ. విధానంలో చెల్లించి తీసుకువెళ్లవచ్చు

– ఎవరు మొదటగా వస్తే వారికి ముందుగా కేటాయించే పద్ధతిలో ఇసుకను సరఫరా చేస్తారు. ఇసుక సరఫరాకోసం ప్రతి స్టాక్ యార్డు వద్ద వి.ఆర్.ఓ., వి.ఆర్.ఏ., ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు బాధ్యతలు అప్పగించనున్నారు

– వినియోగదారులు ఇసుక హేండ్లింగ్ ఛార్జీలు చెల్లించినపుడు వారు ఇసుకను తీసుకువెళ్లేందుకు ట్రాన్సిట్ రశీదును ఇస్తారు. ఇసుక రవాణా వాహనంతో పాటు యీ రశీదును తప్పనసరిగా తీసుకువెళ్లవలసి వుంటుంది. తనిఖీల సమయంలో యీ రశీదును చూపించాల్సి వుంటుంది.

– గ్రామాల్లో వున్న గెడ్డలు, వాగుల్లో లభ్యమయ్యే ఇసుకను స్థానిక అవసరాల కోసం వినియోగించవచ్చు. అయితే ఏ గ్రామంలో వున్న గెడ్డ, వాగు నుంచి ఆ గ్రామస్థులే ఎడ్ల బళ్ల ద్వారా ఇసుకను తీసుకువెళ్లేందుకు అనుమతిస్తారు. ఇతర ప్రాంతాల వారు అక్కడి ఇసుకను తీసుకువెళ్లేందుకు అనుమతించరు. జిల్లాలో ఇసుక సరఫరాపై ఆర్.డి.ఓ.లు, తహశీల్దార్‌లు నిరంతరం నిఘా వుంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజూ ఇసుక యార్డులను తనిఖీ చేస్తూ ఇసుక సరఫరాను క్రమబద్ధీకరించాలని కలెక్టర్ చెప్పారు.

**ఇసుక సరఫరా పై ఫిర్యాదులకు ఫోన్ నెంబర్ :**

ఇసుక సరఫరాపై ఫిర్యాదులు, సలహాల కోసం కలెక్టర్ కార్యాలయంలో ఒక కంట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నామని, ఒక టోల్ ఫ్రీ నెంబరును కూడా ఏర్పాటు చేస్తున్నామని ఎవరైనా యీ నెంబరుకు ఫోన్‌చేసి ఫిర్యాదులు చేయవచ్చున్నారు. 9032338135 మొబైల్ నెంబర్ కు ఫోన్ చేసి ఇసుక సరఫరా అంశంపై ఫిర్యాదులు లేదా సలహాలు చేయవచ్చని పేర్కొన్నారు. 24%ఇ%7 యీ ఫోన్ నెంబర్ లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సోమవారం ఉదయం నుంచే యీ ఫోన్ నెంబర్ లో ఫిర్యాదులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఉచిత ఇసుక సరఫరాపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు అన్ని మండల, డివిజన్ కార్యాలయాల్లో, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలని గనులశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇసుక సరఫరాలో సమస్యలు వస్తే పరిష్కరించడానికి జిల్లా స్థాయిలో టాస్క్‌ఫోర్స్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామని రెవిన్యూ, గనులశాఖ, సెబ్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఇందులో సభ్యులుగా వుంటారని చెప్పారు. యీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, సెబ్ ఎస్పీ అస్మా ఫర్హీన్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, ఆర్.డి.ఓ.లు ఎం.వి.సూర్యకళ, సాయిశ్రీ, బి.శాంతి, గనులశాఖ డి.డి. సూర్యచంద్రరావు, భూగర్భజలశాఖ డి.డి. దుర్గాప్రసాద్, ఉప రవాణా కమిషనర్ మణికుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. సరిత, జలవనరుల శాఖ ఇ.ఇ. సీతారం నాయుడు, డి.పి.ఓ. శ్రీధర్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ వైసీపీకి దిక్కెవరు?

(మొదటి పేజీ తరువాయి)

లేదని అధిష్టానం గుర్తించింది. దీంతో కొత్త వారిని నియమించాలన్న ఆలోచనలో పడింది. ఇందుకు సంబంధించి విశాఖలో ఉన్న నాయకులతో ఇప్పటికే ఒక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి చాలమంది సీనియర్ నాయకులు డుమ్మకొట్టారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడి పదవిపై చర్చ జరిగింది. ఈసమావేశంలో ఈ అంశంపై రసభసగా జరిగింది. దీంతో సమావేశం కూడా అర్ధాంతరంగా ముగిసింది. ఎటువంటి నిర్ణయం తీసుకోకుండానే అందరు వెళ్లిపోయారు. వచ్చిన నాయకులలో వారికి చెందిన కొంతమంది కార్యకర్తలు నినాదలు చేసారు. మాజీ మంత్రులు ముత్తం శెట్టి శ్రీనువాసరావు, గుడివాడ అమర్‌నాధ్‌కు చెందిన వారి అనుయులు వారి వారి నాయకులకు మద్దతుగా జైజైలు పలికారు. దీంతో సమావేశం రసాబాసగా మారింది.

**– అధ్యక్ష పదవికి సీనియర్‌లు నో**

విశాఖ అధ్యక్ష పదవి చేపట్టడానికి సీనియర్ నాయకులు ఎవరూ ముందుకు రావడం లేదు. ఈ పదవి మాకు వద్దంటు వారు తెగేసి చెపుతున్నారు. గతంలో విశాఖ అధ్యక్ష పదవిలో కొనసాగిన వారు ఇప్పుడు సుముఖత వ్యక్తం చేయడం లేదు. అధ్యక్ష పదవి చేపట్టి మంత్రి పదవిలో కొనసాగిన ముత్తం శెట్టి శ్రీనువాసురావు, గుడివాడ అమర్‌నాధ్‌లు కూడా మాకు వద్దనే సూచనలు అధిష్టానానికి చేరవేసినట్టు తెలిసింది. అలాగే గతంలో అధ్యక్ష పదవిలో కొనసాగిన వంశీకష్ణ , పంచకర్లరమేష్ బాబులు వైసిపిని వదిలేసి జనసేనలో చేరి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందారు. అలాగే గతంలో అధ్యక్ష పదవిలో పనిచేసిన తైనాల విజయకుమార్, మళ్ల విజయప్రసాద్‌లు కూడా పార్టీకి దూరంగా ఉన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు వీరికి ప్రాముఖ్యత ఇవ్వకపోవడమే ఇందుకు కారణం.

**– ఈ భారం మాకెందుకు**

ప్రస్తుతం విశాఖ వైసిపి అధ్యక్ష పదవీ చేపట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదు. వైసిపి ఘోర పరాజయం చవిచూడటంతో పార్టీ అధ్యక్ష బాధ్యతలు తీసుకొని, ఆ భారమంతా మోయడానికి ఎవరు సిద్ధంగా లేరని చర్చ జరుగుతుంది. అలాగే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం నాయకులు , కార్యకర్తలపై చేసిన పోలీస్ కేసులు దాడి, ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ తమపై కూడా చూసిస్తుందని భయపడుతున్నారు. అలాగే అనుమతులు లేకుండా నిర్మించిన పార్టీ భవనం కోసం కోర్టులు చుటూ తిరిగాలన్న సాకుతో కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో విశాఖ జిల్లా వైసీపీ నాయకత్వం వహించే నాధుడు లేక విలవిల్లాడుతోంది.

**– కనపడని సమన్వయకర్తలు**

వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్తలుగా పనిచేసిన వైవి సుబ్బరెడ్డి, విజయసాయిరెడ్డిలు ప్రస్తుతం విశాఖలో ఎవరుకనిపించడం లేదు.

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఒకటి, రెండు పర్యాయాలు వైవి సుబ్బరెడ్డి విశాఖ వచ్చి విశాఖ మేయర్, కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించి, ఎవరూ పార్టీ మారవద్దని, కూటమి నేతలు ఎన్ని ప్రలోభాలు పెట్టినా పట్టించుకోవద్దని చెప్పి వెళ్లి పోయారు. దీంతో ఉత్తారాంధ్రకు చెందిన వైసిపి నేతలు, కార్యకర్తలు ఈ ఇద్దరు సమన్వయకర్తలు కనిపించకపోవడంతో తీవ్ర నైరాశ్యంలోకి వెళ్లిపోయారు.

# డీసీసీబీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

(మొదటి పేజీ తరువాయి)

సహాయ సహకారాలను అందిస్తున్న డిసిసిబిని అభినందించారు. సహకార దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సహకార అధికారి పి.రమేష్ మాట్లాడుతూ సహకార బ్యాంకుకు అనుబంధంగా జిల్లాలో 65 ప్రాథమిక సహకార సంఘాలు పనిచేస్తున్నాయని చెప్పారు. వీటిలో 11 సంఘాలు మాత్రమే లాభాల్లో ఉన్నాయని, మిగిలిన వాటిని కూడా లాభాల బాట పట్టించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పిఏసిఎస్‌ల బలోపేతానికి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. పెట్రోలు బంకుల నిర్వహణకు కూడా అనుమతిచ్చినట్లు చెప్పారు. అన్ని పిఏసిఎస్‌ల ద్వారా ఎరువుల విక్రయానికి రాష్ట్రప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. పిఏసిఎస్‌ల ద్వారా గోదాముల నిర్మాణానికి అవకాశం ఉందని, ఇప్పటికే పలుచోట్ల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. డిసిసిబి సిఇఓ సిహెచ్ ఉమామహేశ్వరరావు, జనరల్ మేనేజర్ కెవిఎన్ఆర్ సత్యనారాయణ మాట్లాడుతూ బ్యాంకు ఆర్థిక స్థితిగతులు, అందిస్తున్న సేవలు, విస్తరణకు ఉన్న అవకాశాలను వివరించారు. ఇప్పటికే 24 బ్యాంకు శాఖలు పనిచేస్తున్నాయని తెలిపారు. డిపాజిట్లను పెంచేందుకు ప్రభుత్వపరంగా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సబల రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షురాలు సరస్వతి మాట్లాడుతూ, తమ సంఘం కార్యకలాపాలను, సమస్యలను వివరించారు. ఎఫ్‌పిఓలను కూడా పిఏసిఎస్‌లుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, నాబార్డు డిడిఎం టి.నాగార్జున, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీఎంఆర్‌డీఏ కమిషనర్‌గా..

(మొదటి పేజీ తరువాయి)

ఇంజనీర్ భవానీ శంకర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ బలరామ రాజు తదితరులంతా కమిషనర్ రవీంద్రను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ వీఎంఆర్‌డీఏ అభివృద్ధికి కృషి చేస్తానని, అందుకు ఉద్యోగులంతా సహకరించాల్సిందిగా కోరారు.

# సరసమైన ధరలకే నిత్యవసర సరకులివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థికంగా భారం పడుతోందని పేర్కొన్నారు. కావున లాభ – నష్టం లేకుండా సరసమైన ధరలకు సరకులను విక్రయించాలని చెప్పారు. పరిమితికి మించి నిల్వలు ఉంచరాదని, వీటిని పరిశీలించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా కమిటీని నియమించామని గుర్తు చేశారు. ప్రజల సౌకర్యార్థం నగర పరిధిలోని 13 రైతు బజార్లలో బియ్యం, పంచదార, పప్పుదినుసులతో కూడిన ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని డీఎస్వో, మార్కెటింగ్ శాఖ ఏడీని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటు అధికారులు, అటు వర్తకులు వ్యవహరించాలని, ప్రజలకు సహకరించాలని హితవు పలికారు. ఈ క్రమంలో వర్తకులు వారి సమస్యలను జేసీ దృష్టిలో పెట్టారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటామని, లాభాపేక్ష లేకుండా విక్రయాలు జరుపుతామని ఈ సందర్భంగా వర్తకులు పేర్కొన్నారు. సమావేశంలో డీఎస్వో సూర్యప్రకాష్, మార్కెటింగ్ శాఖ ఏడీ యాసిన్, సివిల్ సప్లై విభాగం ఇతర అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వర్తకుల సంఘం ప్రతినిధులు, ట్రేడర్లు, హోల్ సేలర్స్, రిటైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుటేరులో చేపల మృతి

**-ఫార్మా వ్యర్థ రశాయనాల వలనే చే పల మృతి అంటున్న మత్స్యకారులు**

**-మత్స్యకారులనుఆదుకోవాలి అంటూ రాంకీకి తాసిల్దార్ లేఖ**

**పరవాడ, జూలై 6, మెజర్‌న్యూస్:** ఫార్మ వ్యర్థ రశాయనాలు కారణం గానే ముత్యాలమ్మ పాలెం ఉప్పుటేరులో చేపలు మృతి చెందాయని అక్కడ ఉన్న మత్స్యకారులుకు తగిన నష్టపరిహారం, ఉపాధి కల్పించాలని అంటూ స్థానిక తహసిల్దార్ గణపతి రావు ఫార్మా వ్యర్థ జలాల నిర్వహణ చూస్తున్న రామ్ కి లేఖ రాశారు .ఈ విషయమై తాసిల్దార్ గణపతిరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.ముత్యాలమ్మపాలెంకు చెందిన మత్స్యకారులు తమ ఉపాధి కోసం తమ గ్రామానికి దగ్గరలో ఉన్న ఉప్పుటేరులో చేపలు పట్టుకుని బ్రతుకుతున్నామని ఇటీవల ఫార్మా వ్యర్థ రసాయనాలు ఉప్పుటేరులో కలవడంతో అక్కడ చేపలు మృతి చెందాయని దీనితో తమకు నష్టం కలిగిందని తమను ఆదుకోవాలని లేఖ ద్వారా కోరారని తెలిపారు. దీనిపై ఫార్మా వ్యర్థ రసాయనాలు కలవడానికి కారణమైన రామ్ కి సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్లను పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి వ్యర్థ జలాలు కలవడానికి కారణమైన పరిశ్రమలపై చర్యలు చేపట్టి అక్కడి మత్స్యకారులను నష్టపరిహారం, మరియు ఉపాధి కల్పించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు.

# ఆర్చరీ విజేతకు ఘన సన్మానం



**పరవాడ, జూలై 6, మేజర్‌న్యూస్:** సంస్కృతి గ్లోబల్ స్కూల్ పూర్వ విద్యార్థి తిరుమూరు గణేష్ మణిరత్నం వరల్డ్ యూత్ అర్చరీ లో రజత పతకం, ఇంటర్నేషనల్ ఆర్చరీ పోటీలో కాంపౌండ్ ఫైనల్- 2024 ఆసియా కప్ లో పాల్గొని కాంశ్య పతకం తో అద్భుతమైన విజయం సాధించినందుకు అభినందనలు తెలుపుతూ శనివారం నాడు ఉమ్మడి విశాఖ జిల్లా అర్చరీ అసోసియేషన్ మరియు సంస్కృతి గ్లోబల్ స్కూల్ ఉమ్మడి గా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ పి సూర్యనారాయణ రెడ్డి, అర్చరీ సంఘం ఉప అధ్యక్షులు పి.సత్యనారాయణ, కార్యదర్శి పి.భాస్కర్ సంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి సీఈఓ కె. నిశాంత్ కోచ్ కమల్ లు,గణేష్ తండ్రి హరి ప్రసాద్ లు పాల్గొన్నారు.

# ఎల్.వి. ప్రసాద్ హాస్పటల్‌లో ఇన్ఫోర్ మయోపియా సెంటర్ ప్రారంభం



**ఆరిలోవ, జులై 6, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఇన్ఫోర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మద్దతుతో ఇన్ఫోర్ మయోపియా సెంటర్ ను విశాఖపట్నంలోని ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ లో ఆంధ్ర ప్రదేశ్ లో ని గీతం యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రొఫెసర్ డాక్టర్. రాజా పి.పప్పు ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు. 2020లో ఎల్‌విపిఇఐ హైదరాబాద్ క్యాంపస్‌లో మొదటి సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. జి ఎం ఆర్ వి క్యాంపస్ అధినేత డాక్టర్. వీరేంద్ర సచ్‌దేవా ఈ కేంద్రాన్ని ప్రారంభించడానికి చొరవ చూపారు. ఇన్ఫోర్ సెంటర్ నెట్‌వర్క్ హెడ్ డాక్టర్ పవన్ వర్కిచర్ల మాట్లాడుతూ, ఎమ్మెల్యే అక్కిన కౌసల్య నేతృత్వంలోని ఈ కేంద్రం దీర్ఘకాలంలో విశాఖ ప్రజలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన ఈపీడీసీఎల్



**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సిబ్బంది నివాళు లర్పించారు. ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి, డైరెక్టర్ ఫైనాన్స్ డి.చంద్రం, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిఎండి పృథ్వీతేజ్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధునిగా, పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర కేబినెట్ మంత్రిగా అనేక కీలక శాఖలను నిర్వహించి దేశానికి సేవలందించారన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్ రామ్ ఆందించిన సేవలు ఆచరణీయమన్నారు. దేశంలో హరిత విప్లవం వంటి సంస్కరణలను ప్రవేశ పెట్టిన బాబూ జగ్జీవన్ రామ్ ను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు బి.రామచంద్రప్రసాద్, ఎం.రామకృష్ణ, జె.శ్రీనివాసరావు, ఎస్.మసిలమణి, ఎస్.హరిబాబు, ఎన్.వి.రమణమూర్తి, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కక్ష సాధింపులకే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీకారం చుట్టలేదన్నారు. దీంతో రాష్ట్రంలో ఉన్న మహిళలందరూ ఆందోళన చెందుతున్నారన్నారు. తాము అడిగితే నెల రోజులే అయ్యిందని, ఎందుకు తొందర అంటున్నారన్నారు. కానీ కూటమి హామీ ఇచ్చినప్పుడు జూలై 1కే అన్నీ అమల్లోకి వచ్చేస్తాయని, మొదటి నెల నుంచే అమలు చేసేస్తామని చెప్పారన్నారు.

**2014లో ఇవే హామీలిచ్చి ఒక్కటైనా నెరవేర్చారా?**

ఇదే కూటమి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు చాలా హామీలిచ్చారని, ఏ ఒక్కటీ కూడా నెరవేర్చలేదన్నారు. మహిళలకు డ్వాక్రా రుణ మాఫీ చేయలేదన్నారు. సున్నా వడ్డీ 2016 నుంచి ఆపేశారన్నారు. డ్వాక్రా సంఘాలు ఎన్‌పీఏలుగా మారిపోయిన పరిస్థితిని ఆరోజుల్లో చూశామన్నారు. ఆడబిడ్డ పుడితే రూ.25 వేలు ఇస్తామని ఇవ్వలేదన్నారు. సొంతింటి కల ఆడవాళ్లకు నెరవేరుస్తామని హామీ నిలబెట్టుకోలేదన్నారు. రైతులకు రుణ మాఫీ చేస్తామని నెరవేర్చలేదన్నారు. అప్పుడు ఇలా హామీలు అమలు చేయకుండా మోసం చేశారని, ఇప్పుడు చూస్తే నెల కావస్తున్నా అతీగతీ లేదన్నారు.

**కక్షసాధింపులపైనే మీ దృష్టి**

ప్రభుత్వ ధోరణి చూస్తుంటే పరిపాలన మీద కంటే కక్ష సాధింపుల మీద ఎక్కువ దృష్టి పెడుతున్నట్లు అర్థమవుతోందన్నారు. ఎక్కడ చూసినా విధ్వంసాలు, దాడులు కనిపిస్తున్నాయన్నారు. మీరు రెడ్ బుక్ అమలు మీద కంటే హామీల అమలు మీద దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న మహిళలందరూ కూడా కోరుకుంటున్నారన్నారు.

# ఆదర్శవంతుడు జగ్జీవన్ రామ్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కేంద్రంలో ఆయన కొన్నేళ్లుగా మంత్రి పదవులే కాకుండా భారతదేశానికి ఉప ప్రధానిగా చేశారని కొనియాడారు . కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గండి బాబ్జి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే మంత్రి పదవి వరించిందని చెప్పారు . దేశం మొట్టమొదటి కేంద్ర కార్మిక మంత్రిగా పనిచేశారని అన్నారు. భారతదేశం కరువు సమయంలో ఉన్నప్పుడు వ్యవసాయ మంత్రిగా ఆహార సంక్షోభాన్ని నివారించడానికి హరిత విప్లవం తీసుకొచ్చిన యోధుడు అని అన్నారు . ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సీతంరాజు సుధాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమరశెట్టి శ్రీనివాసరావు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు జిల్లా నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# సంతృప్తినిచ్చిన సురభి ప్రదర్శనలు

(మొదటి పేజీ తరువాయి)

రంగసాయి నాటకసంఘం అధ్యక్షులు బాదంగీర్ సాయి, పుష్పలత, భాను ప్రసాద్, పాల్గొన్నారు. నాగబాబు మాట్లాడుతూ బాదంగీర్ సాయి ఒక నూతన ఆలోచనతో మాకు ఒక విషయాన్ని విన్నవించారు. అది మా కుటుంబ సభ్యులందరూ కలిసి నిర్ణయం తీసుకుని తప్పకుండా ఆయన ఆలోచనకి మేము విశాఖపట్నం వచ్చి ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. భారతదేశంలో ఈ ప్రయోగం అంటే ఒకప్పుడు ఉండేది, మళ్లీ బాదంగీర్ సాయి ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు. విజయవంతం కూడా అయింది. బాదంగీర్ సాయి మాట్లాడుతూ ఇది మా విజయం కాదు, భానోదయ నాట్యమండలి వారి విజయం కాదు, ఇది పూర్తిగా విశాఖ మీడియా వారి విజయం అని కొనియాడారు. ఇక చివరిగా భానోదయ నాట్యమండలి మండలి యువ ఆర్గనైజర్ భాను ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రయాణంలో మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ప్రజల వద్దకు మా నాటకాలు ఈ నూతన ప్రయత్నంతో మరీ చేరువ అయ్యాయని అన్నారు. నాగన బోయిన నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ వారోత్సవాలకి ఎమ్. ఎస్. ఎన్, రాజుగారు కళాభారతి యాజమాన్యం కంచర్ల అచ్యుత రావు, నగరంలో అనేక మంది ప్రముఖులు ఎంతో సహాయ సహకారం అందజేశారు. ఎప్పటిలాగే బాదంగీర సాయికి మీడియా వారు ఎంతో సహకరించారని దీనిని మాటలతో వర్ణించలేనిదని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వర్రె నాంచారయ్య, శివజ్యోతి, గంజాం చిత్ర. దర్శకుడు సురేష్, సంధ్యా ప్రియదర్శని అనూష, ఇమంది ఈశ్వరరావు, ఆదినారాయణ వియ్యపు రామకృష్ణ, రాజు మేజిక్ కాజా, అన్వేష్, నవరస మూర్తి, రాఘవన్, తదితరులు పాల్గొన్నారు. ( ఫోటోలు ఉన్నవి )

# రోడ్డు భద్రతా నియమాలు పాటించండి సురక్షితంగా ఇంటికి చేరుకోండి

(మొదటి పేజీ తరువాయి)

తప్పనిసరిగా ధరించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగివుండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా తనిఖీలు ముమ్మరం చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం ద్విచక్ర వాహనాన్ని నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్లను ఉపయోగించని వారిని చట్టాన్ని ఉల్లంఘించిన వారిగా పరిగణించి, చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు భద్రతకు సంబంధించి ఎలక్ట్రానిక్ పరికరాలైన స్పీడ్ కెమేరా, క్లోజ్డ్ సర్క్యూట్ టీవీ, టెలివిజన్ కెమేరా, స్పీడ్ గన్, బాడీ వేరిబుల్ కెమేరా తదితర టెక్నాలజీ పరికరాల ద్వారా వాహనదారులపై నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్త ట్రాఫిక్ రూల్స్ ప్రకారం వాహనదారుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ క్రింది విధంగా జరిమానాలు విధించడం జరిగుతుందని, కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలన్నారు.

## కూండ్రంలో ఇంటింటి

# కుళాయిలకు భూమి పూజ



**అనకాపల్లి, జూలై 6, మేజర్‌న్యూస్:** మండలంలోని కూండ్రం గ్రామంలో కేంద్ర జల జీవన్ మిషన్ ఇంటింటికి కుళాయి కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ దగ్గర గొల్లపేటలో భూమి పూజ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందారపు లక్ష్మి సూరిబాబు, గ్రామ ఎంపీటీసీ సభ్యులు జెట్టీ అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ వారాది సన్యాసమ్మ నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు మరపురెడ్డి సత్యనారాయణ, గ్రామ పెద్దలు గంటా తాతయ్య నాయుడు, శానాపతి మున్సిబు నాయుడు, శానాపతి పోతురాజు, నాయకులు గణిశెట్టి అప్పల నాయుడు, గంటా సత్య రామక్రిష్ణ, వెదుళ్ళ గంగరాజు, సోమిరెడ్డి నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు గంటా నాయుడు, ప్రధాన కార్యదర్శి యలమంచిలి నాగరాజు, బూత్ ఇంచార్జ్ శానాపతి భరత్ కుమార్, నందారపు సన్యాసి నాయుడు, శానాపతి బాపు నాయుడు, సియ్యాద్రి శ్రీను, సుంకర రాజు, నందారపు గోవింద, గొర్లి శ్రీను, వారాది శ్రీను, మొల్లి పాల్గుణ, యండపల్లి రాము, గంటా దేముల్లు, గట్టా నాగేష్ కొలని పెద్దలు, గ్రామ ప్రజలు, టీడీపి శ్రేణులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై కత్తితో దాడి చేసిన యువకుడు

(మొదటి పేజీ తరువాయి)

యువకుడు కత్తితో దాడి బాలిక అక్కడికక్కడే మృతి సంఘటన స్థలంలో కత్తి వదిలేసి యువకుడు పరారీ సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# ముస్లీమ్స్ ఆధ్వర్యంలో వంశీకి ఘన సత్కారం



**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** ముస్లీం మైనార్టీ క్రియాశీలక స్వచ్ఛంద కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం దక్షిణ నియోజవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు అభినందన సభను నిర్వహించారు. మహమ్మద్ సలాం ఆధ్వర్యంలో వంశీ చేతులమీదుగా కేక్ కటింగ్ చేసి పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ దక్షిణంలో అఖండ విజయానికి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి వార్డ్‌లో, ప్రతి ఒక్కరినీ కలుస్తానని, నియోజకవర్గ అభివృద్ధి చేసి.. ఓటు వేసిన ప్రజల రుణం తీర్చుకుంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు నజీర్, ముస్లీం మైనార్టీ క్రియాశీలక స్వచ్ఛంద ప్రతినిధులు హీరా, జనసేన నాయకులు బొగ్గు శ్యామ్, టీడీపీ నాయకులు చిన్న రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానంలో

# లిఖిత రామకోటి పుస్తకాలకు పూజలు



**అనకాపల్లి, జూలై 6, మేజర్‌న్యూస్:** పట్టణంలో శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు వెలసిన శ్రీ రామకోట స్తూపం వద్ద ఆషాడ శుద్ధ పాడ్యమి శనివారం సందర్భముగా రామకోటి లిఖిత పుస్తకాల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ రామకోటి పుస్తకాలు దాత కొణతాల శివకుమార్ (రాజా) సహకారంతో 350 పుస్తకాలను ప్రచురించి, శ్రీరామనవమి రోజున భక్తులకు అందజేశారు, భక్తులు శ్రీరామ కోటి నామాలతో పుస్తకాలు వ్రాసి పుస్తకాలను దేవాలయానికి అందజేయగా ఈ పుస్తకాలను స్తూపం వద్ద ఆలయ అర్చకులు అంపోలు గోపాల్ కృష్ణ శర్మ పరివేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ రామకోటి స్తూపంకు సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేద రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక పంపిణీ పై

# విధివిధానాలు నిర్ణయం



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 6, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఈ నెల 8వ తేది నుండి ఉచిత ఇసుక సరఫరా విధానం అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో పటిష్టంగా ఈ పథకాన్ని అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ తెలిపారు. శనివారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుండి వర్చ్యువల్ విధానం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి మురళీకృష్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విజయభాస్కర్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, అనకాపల్లి రెవెన్యూ డివిజినల్ అధికారి చిన్నికృష్ణ, భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు సుబ్బారాయుడు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక రవాణాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఉండేందుకు సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా నిరంతరంగా పోలీస్ పర్యవేక్షణ ఉండేటట్లు చూడాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ను కోరారు. ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ విధానంలో ఇసుక ఉచిత సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇసుక రవాణా కొరకు వినియోగదారులకు అవసరమైన పర్మిషన్లు, బిల్లులను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

## ఎత్తిపోతల పథకాలు కాలువల

# మరమ్మతుకు నిధులు మంజూరు

**: ఎమ్మెల్యే శంకర్**



**శ్రీకాకుళం, జూలై 6, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు, కాలువల మరమ్మతులకు గాను రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెనాయుడు 80లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే గొండు శంకర్ వెల్లడించారు. నియోజకవర్గంలో శివారు భూముల రైతాంగానికి సైతం ఖరీఫ్ కు నీరందించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, ఇందులో భాగంగా పలు ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టాల్సి ఉందని, అదేవిధంగా పలు చోట్ల కాలువలు బాగుచేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు వ్యవసాయశాఖమంత్రి అచ్చెనాయుడు దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి 80లక్షల రూపాయలు మంజూరు చేసారని వివరించారు. రైతాంగం సమస్యలను దృష్టిలో పెట్టుకుని తన అభ్యర్థన మేరకు తక్షణమే స్పందించి నిధులు మంజూరు మంత్రి అచ్చెనాయుడుకు గొండు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## జంతువుల ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

### : ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, జూలై 6, మేజర్‌న్యూస్:** పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. శనివారం వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, మానవులు, జంతువులపై జూనోటిక్ వ్యాధుల ప్రభావం గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రతీ యేటా జూనోసిస్ డేను నిర్వహిం చుకుంటున్నామ న్నారు. ఇందులో భాగంగా వ్యాధులు సంక్రమించకుండా పెంపుడు జంతు వులకు టీకాలు వేయడం జరుగుతోందని చెప్పారు. పెంపుడు జంతువుల సంరక్షణపై దృష్టి సారించి క్రమం తప్పకుండ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జె డి, ఏ డి, ఇతర అధికారులు, వైద్యులు, జంతు ప్రేమికులు, టీడీపీ నాయకులు, వివిధ డివిజన్ల ఇంచార్జిలు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి సహకరించండి

### జర్నలిస్టు నేతలతో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, జూలై 6, మేజర్‌న్యూస్:** జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లా నూతన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ను జర్నలిస్టు సంఘాల నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ను కలెక్టర్ చాంబర్లో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జిల్లాలో ఏ సమస్యలు వచ్చినా సానుకూల దృక్పధంతో జర్నలిస్టులు పనిచేయాలని, తమ దృష్టికి ఏ సమస్య తీసుకొచ్చినా పరిష్కరిస్తానన్నారు. కలెక్టర్ను సత్కరించిన వారిలో ఏపిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వి.రమణ, నార రాష్ట్ర ఉపాధ్యక్షులు డోల శంకరరావు, జాప్ జిల్లా అధ్యక్షుడు జి. షన్ముఖరావు, ఐఎఫ్ డబ్ల్యుజే జాతీయ కార్యదర్శి డా.డోల అప్పన్న, జాతీయ కార్యవర్గ సభ్యులు డా. తిత్తి ప్రవీణ్ కుమార్ , జాప్ జిల్లా ఉపాధ్యక్షుడు రౌతు సూర్యనారాయణ, ఐఎఫ్డబ్ల్యుజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డ కృష్ణ, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, ఎస్.విజయ్కుమార్, జగదీష్, రవి, విజయ్, సాయి, జనార్ధన్, సింగుపురపు నాయుడు, ఆర్.వి.పట్నాయక్, భాసూరు సాయి, సీపాన రమేష్ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 8 నుండి ఉచిత ఇసుక విధానం ప్రారంభం

### వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

**శ్రీకాకుళం, జూలై 6, మేజర్‌న్యూస్:** నూతన ఇసుక విధానం ఈ నెల 8 ప్రారంభించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. భూగర్భ గనుల శాఖకు సంబంధించి నూతన ఇసుక విధానంపై ఆయన జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, జిల్లా జాయింట్ కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఇసుక పాలసీ ఈ నెల 8వ తేదీ నుండి సెప్టెంబరు వరకు ఉంటుందన్నారు. స్టాక్ పాయింట్లో ఉన్న నిల్వలు మరియు డి సీల్టేషన్ ద్వారా తీసిన ఇసుకను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ముందుగా పెన్షన్లు పంపిణీ పై జిల్లా కలెక్టర్లను ఆయన అభినందించారు. పెన్షనర్లకు జిపియస్ లింకు చేయాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, శ్రీకాకుళం ఆర్డీఓ సిహెచ్. రంగయ్య, భూగర్భ గనుల శాఖ ఉప సంచాలకులు ఎస్.కె. సత్యనారాయణ, ఎస్ఈబి అదనపు ఎస్పీ గంగాధరం, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ జిజె బెన్హర్, ఎ.డి.డి. ఫణి భూషణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణశాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**నరసన్నపేట, జూలై 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి పోలాకి మండలం, కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో నియోజ కవర్గస్థాయి హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన గృహాలు వాటి నిర్మాణాలు పరిస్థితి, మంజూరైన బిల్లులు వివరాలు నియోజకవర్గంలో ప్రస్తుతం ఇల్లులేని నిరుపేదలకు మంజూరు చేయవలసిన గృహసముదాయాలు, అందుబాటులో ఉన్నఇండ్ల స్థలాల వివరాలు, ప్రస్తుత నిర్మాణ దశలో ఉన్న కాలనీలలో మౌలిక వసతులు కల్పన మొదలగు విషయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించన ఎమ్మెల్యే. నరసన్నపేట నియోజక వర్గంలో గృహవసతి లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులకు ఆదేశించారు, నిరుపేదల ఇళ్ల నిర్మాణాల్లో పాటించవలసిన నియమ నిబంధనలు, బడుగు బలహీనవర్గాలకు అందిస్తున్న గృహ సముదాయ నిర్మాణాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు అధికారులకు వివరించిన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ బి.నగేష్ , డి ఈ అప్పారావు ,ఏ ఈ లు ఎ .శంకర్రావు,ప్రసాదు వర్క్ ఇన్స్పెక్టర్లు వై .చిన్నారావు,ఎంవీ అప్పారావు,ఈ . రమణమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన జన్మదిన వేడుకలు



**నరసన్నపేట, జూలై 6, మేజర్‌న్యూస్:** మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ పుట్టినరోజు వేడుకల ను పోలాకి మండలం మబగాం గ్రామంలో ఘ నంగా నిర్వహిం చేందుకు వైయస్సార్సీపీ పార్టీ శ్రేణు లు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. నిరాడంబరుడు... స్నేహశీలి... ప్రజాభి మాన ధనుడు.. మాజీ డిప్యూటీ సీఎం... నాలుగు పర్యా యాలు శాసనస భ్యులు పనిచేసిన సహృదయుడు కృష్ణదాస్ జన్మదినం వేడుకలు ఆదివారం ఉద యం నుండి మబగాం గ్రామంలో నిర్వహించ డం జరుగుతుంది. నరసన్నపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన వారందరికీ మబగాం గ్రామంలో ఉదయం 7 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఈ కార్యక్రమంలో విస్తృతంగా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనాలని పార్టీ శ్రేణులు విజ్ఞప్తి చేశాయి.

# టిడ్కో కాలనీకి బస్సు సౌకర్యం

### మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జూలై 6, మేజర్‌న్యూస్:** సొంత ఇల్లు వచ్చిందన్న ఆనందం ఆ కాలనీ వాసులకు ఎంతోకాలం నిలవలేదు. సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ఉద్యోగం, ఉపాధి కోసం నగరానికి వెళ్ళివచ్చేవారు, విద్యార్థులు అనేక ఇక్కట్లు పడాల్సిన పరిస్థితి. గత ప్రభుత్వం హయాంలో ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. అయితే ఎన్నికల ముందు ప్రచారానికి వచ్చిన గొండు శంకర్ తాను గెలిస్తే రెండు నెలల్లో కాలనీకి ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు నెలలకు ముందే బస్సును ఏర్పాటు చేసి లాంచనంగా ప్రారంభించారు. ల గ్రామీణ మండలం పాత్రునివలస సమీపంలోని ఏపీ టిడ్కో కాలనీ వాసుల ప్రయాణాకష్టాలకు తెరపడింది. వివిధ పనులపై కాలనీ నుంచి నగరానికి వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేకపోవడంతో ఎమ్మెల్యే గొండు శంకర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్ సౌకర్యం ఏర్పాటు చేసారు. శనివారం టిడ్కో కాలనీ-పాతబస్టాండ్ పల్లె వెలుగు బస్ సర్వీస్ ను అయన కాలనీలో ప్రారంభించారు. ప్రతీ రోజు ఉదయం 8.30గంటలకు కాలనీ నుంచి, తిరిగి సాయంత్రం 6.30గంటలకు పాత బస్టాండు నుంచి ఈ సర్వీస్ నడుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. బస్ సర్వీస్ ను కాలనీ వాసులు సద్వినియోగం చేసుకుంటే జనాధరణ మేరకు మరిన్ని బస్సులను ఏర్పాటు చేశామన్నారు. కాలనీ వాసుల రవాణా ఇబ్బందుల దృష్ట్యా బస్ సౌకర్యం కల్పించడం జరిగిందని అదేవిధంగా రేషన్ కష్టాలు తొలగించేందుకు కాలనీలోనే డిపోను ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో 1వ డిపో మేనేజర్ మల్లిఖార్జునరాజు, టీడీపీ నాయకులు, వివిధ డివిజన్ల ఇంచార్జిలు పాల్గొన్నారు.

# ధరలు నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక



**పార్వతీపురం, జూలై 6, మేజర్‌న్యూస్:** నిత్యావసర సరుకులు ధరలు నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక అన్నారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ లో శనివారం సంబంధిత శాఖలతో మరియు రైస్ మిల్లర్స్, హెూల్ షేర్ డీలర్స్ తో ధరల నియంత్రణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ధరలు పెరుగుతున్న దృష్ట్యా వినియోగదారులకు సరసమైన ధరలకు అందించే క్రమంలో సరఫరాదారులను గుర్తించి నివేదిక అందించాలన్నారు. నిత్యావసర సరకుల ధరలు సామాన్య ప్రజలకు సాధారణ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకూడదని ఆమె అన్నారు. ధరల పెరుగుదల సామాన్య కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవాలన్నారు. వ్యాపారులు కృతిమ కొరత సృష్టించి సరుకులు విక్రయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

నిత్యావసర సరకుల ధరలపై ట్రేడర్స్ కి ట్రేడర్స్ కి మధ్య వేత్యాసం ఉండకూడదని, ఒకే ధర ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. నిత్యావసర వస్తువులు ఇష్టానుసార ధరలకు విక్రయించకుండా మార్కెట్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కె. శివ ప్రసాద్, డి డి మార్కెటింగ్ శాఖ ఎల్. అశోక్ కుమార్, లీగల్ మెట్రాలజీ అధికారి కె. రత్న రాజు, రైస్ మిల్లర్స్, హెూల్ షేర్ వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల పెంపకంలో అవగాహన అవసరం

### : డాక్టర్ ఎస్ మన్మధరావు



**పార్వతీపురం, జూలై 6, మేజర్‌న్యూస్:** మూగజీవాల పెంపకంలో అవగాహన తో పాటు అప్రమత్తత ఎంతో అవసరమని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శివాల మన్మథరావు అన్నారు. శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పార్వతీపురం చాకలి బెలగాం ఏరియా పశువైద్యశాలలో ఉచిత రేబిస్ వ్యతిరేక టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనోసిస్ వ్యాధుల ప్రమాదంపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 6 న ప్రపంచ జూనోసెస్ డే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జూనోసిస్ వ్యాధుల సంక్రమణ, నివారణపై అవగాహన ఉంటే చాలా వరకు వ్యాధులను అరికట్టవచ్చునని అన్నారు. జునోసిస్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం వల్లన మనుషులు, జంతువులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వివిధ రకాల వైరస్‌ల వల్ల సంక్రమిస్తోన్న వ్యాధులను ఆంగ్లంలో 'జూనాటిక్‌డిసీసెస్' లేదా 'జూనోసెస్'అంటారన్నారు. జూనోస్ అనేవి వైరస్, బ్యాక్టీరియా మరియు పరాన్నజీవులు వచ్చే అంటువ్యాధులని అన్నారు. పెంచుకునే కుక్కల నుంచి ర్యాబిస్, గజ్జి, పశువుల నుంచి, గొర్రెలు, మేకలు వంటి గడ్డి తినే జంతువుల నుంచి ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు మనుషులకు సోకుతాయని, ఈ సంక్రమిత వ్యాధులనే జూనోసిస్ వ్యాధులు అంటారని అన్నారు. వీధి కుక్కుల నుంచి ర్యాబిస్ వేగంగా వ్యాపించి ప్రాణాంతకంగా మారుతుంది. పశువుల నుంచి మనుషులకు తరచుగా వచ్చే మరో వ్యాధి ఆంత్రాక్స్ మనుషుల్లో చర్మంతో పాటు పేగులు, ఊపిరితిత్తులకు సోకే ఈ వ్యాధి అత్యంత ప్రమాదమన్నారు. పశువులు, గొర్రెలు, మేకలు, గాడిదలు, గుర్రాల్లో ఆంత్రాక్స్ చాలా వేగంగా విస్తరిస్తుందని,ఈ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ బి.శ్రీనివాస రావు, కె. ప్రసాద్, పశువైద్యాధికారి బి.చక్రధర్ రావు, పశసంవర్ధక శాఖ సిబ్బంది, జంతు ప్రేమికులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ జ్వరాలు అదుపులో ఉండేలా చర్యలు

### విస్తృతంగా పీహెచ్సిల తనిఖీలు :డిఎం, హెచ్ఓ



**సాలూరు, జూలై 6, మేజర్‌న్యూస్:**-సీజనల్ జ్వరాలు అదుపులో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయపార్వతి ఆదేశించారు. ఈ మేరకు పెదబొండపల్లి,డోకిశీల,మక్కువ,శంబర,మామిడిపల్లి పిహెచ్సి లను డిఎంఓ డాక్టర్ టి. జగన్మోహన్ రావు తో కలసి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించి ప్రతీ రోజూ నమోదు అవుతున్న రోగుల సంఖ్య, అందులో జ్వర లక్షణాలతో ఎంత మంది వస్తున్నారు, చేపడుతున్న ఆరోగ్య పరీక్షలు తదితర వివరాలపై వైద్యాధికారులు,సిబ్బందిని ఆరా తీసారు. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ జ్వరాలను గుర్తిస్తే సత్వరమే చికిత్స అందజేయాలని ఆదేశించారు. ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి మలేరియా గా నిర్ధారణ అయిన కేసుల వివరాలు పరిశీలించారు. మలేరియా మందుల లభ్యతను పరిశీలించి ఆసుపత్రిలో ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంచాలని ఆదేశించారు. వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. డయేరియా లక్షణాలు గుర్తిస్తే వెంటనే ఐవి ఫ్లూయిడ్స్,చికిత్స అందజేయాలన్నారు. ప్రసవ గదులను,కాన్పుల రికార్డులను తనిఖీ చేశారు. పిహెచ్సి ల్లో సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలన్నారు. హాస్టల్ విద్యా ర్థులకు ఆరోగ్య పరీక్షలు చేపట్టాలన్నారు. వ్యాదులు ప్రబలకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి,నివారణ చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తప్పవన్నారు. ఈ పర్యటనలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి. జగన్మోహన్ రావు, డెమో యోగేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

## శ్రీకాకుళం- ఆముదాలవలస రోడ్డు విస్తరణలో

# స్థలం కోల్పోతున్న బాధితులకు న్యాయం చేస్తాం

### : ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జూలై 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోతున్న బాదితులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే గొండు శంకర్ భరోసానిచ్చారు. రెండురోజుల్లో వారితో సమావేశం నిర్వహించి బాండ్ల రూపంలో నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. సుధీర్ఘకాలంగా నిలిచిపోయిన శ్రీకాకుళం ఆమదాలవలస రోడ్డు విస్తరణ పనులపై స్థానిక శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో సుడా, నగర కార్పొరేషన్, ఆర్ అండ్ బి అధికారులతో ఎమ్మెల్యే శనివారం సమీక్ష నిర్వహించారు. రోడ్డు విస్తరణకు 20 సంవత్సరాల క్రితం రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా లేకపోవడంతో కొత్తగా మాస్టర్ ప్లాన్ రూపొందిచనున్నట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. విస్తరణలో స్థలం కోల్పోతున్న సుడా, మున్సిపల్ పరిధిలో బాధితులతో పాటు గ్రామీణ ప్రాంతం వారికి కూడా ఆర్ అండ్ బి శాఖ ద్వారానే నష్టపరిహారం చెల్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నామని చెప్పారు. టీడీఆర్ బాండ్ల రూపంలో నష్ట పరిహారం చెల్లించనున్నామని ఇందుకు సంబందించి అవగాహన కల్పించేందుకు బాధితులతో రెండు మూడు రోజుల్లో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నగర పాలక సంస్థ కమీషనర్ ఓబులేశు మాట్లాడుతూ, ఎమ్మెల్యే గొండు శంకర్ ఆదేశాల మేరకు శ్రీకాకుళం ఆమదాలవలస రోడ్డు విస్తరణ పనులకు నూతన మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆర్ అండ్ బి శాఖ ద్వారానే సుడా, మున్సిపల్, అర్బన్, రూరల్ ప్రాంత బాదితులకు బాండ్ల రూపంలో నష్ట పరిహారం చెల్లించే విధంగా ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామని చెప్పారు. వీలైనంత త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సుడా, నగరపాలక సంస్థ, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# నడగాంలో కౌలు రైతుల అవగాహన సదస్సు



**నరసన్నపేట, జూలై 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం నడగాం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో కౌలు రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసన్నపేట వ్యవసాయ అధికారి సునీత పాల్గొని రైతులు, కౌలుదారులు ఖరీఫ్ సీజన్ కాలంలో అనుసరించవలసిన అంశాలపై అవగాహన కల్పించారు. కౌలు రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను పొందేందుకు అవసరమైన గుర్తింపు కార్డులు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది.గ్రామ పెద్దలు,కూటమి ప్రభుత్వ నాయకులు కౌలు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతీ చేనుకు నీరు.. ప్రతీ చేతికి పన



**శ్రీకాకుళం, జూలై 6, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గ మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యే గౌతు శిరీషమ్మ కృషి పట్టుదలతో మొదటి అంకం ఐన ప్రతీ చేనుకు నీరు మొదలు పెట్టి వంశధార నీటిని 5 సంవత్సరాల తర్వాత మళ్ళీ పలాస నియోజకవర్గ రైతన్నలకు పరిచయం చేసి స్వచ్చందంగా రైతులు వచ్చి పూజల తో గంగమ్మ కు స్వాగతం పలికి జలహారతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గౌతు శిరీషమ్మకి అక్కడ ఉన్న రైతులు, ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు పలాస మండలం టెక్కలిపట్నం వద్ద వంశధార కాలువ వద్ద పలాస నియోజకవర్గం రైతుల ఆనందానికి అవధులు లేకుండా ఉన్న సందర్భం చూసి తెలుగుదేశం నాయకుల ము అని గర్వం గా చెప్పుకునే పరిస్థితి ఏర్పడింది. పలాస నియోజకవర్గ ప్రజానీకా నికి సాగునీరు అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చన్నాయుడు ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాము.

## మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని పాడు చేసుకోవద్దు

### -చట్టాలు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: సిఐ నాగేశ్వరరావు



**బొబ్బిలి, జూలై 6, మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి జీవితాలను పాడు చేసుకోవద్దు అని బొబ్బిలి పట్టణ సిఐ ఎం నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈనెల 1వ తారీకు నుంచి అమల్లోకి వచ్చిన భారతీయ కొత్త చట్టాలు, ఇటీవల కాలంలో మోటార్ వెహికల్ యాక్ట్ వచ్చిన మార్పులు మరియు నిబంధనలు గురించి తెలుసుకోవాలని తెలిపారు. అలాగే నేటి కాలం యువత ఎక్కువగా మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి వాటికి ఆకర్షితులై, అలవాటు చేసుకుని, వారి జీవితాలను నిర్వినియోగం చేసుకుంటున్న దశలో వాటిపై అవేర్నెస్ ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, శ్రీ.పి. శ్రీనివాసరావు, డిఎస్పీ మరియు బొబ్బిలి పట్టణ పోలీస్ స్టేషన్, ఎస్హెచ్ఓ గారైన ఎం. నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారు నేడు వాసు జూనియర్ కాలేజీలో విద్యార్థులకు సూచనలు చేయడం జరిగింది.. మరియు చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో బొబ్బిలి విద్యార్థినికి గోల్డ్ మెడల్

**బొబ్బిలి, జూలై 6, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో,జూన్ 30 నుండి జూలై 1 వ తారీఖు వరకు జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో,విజయనగరం జిల్లా, బొబ్బిలి పట్టణంలో,శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్న రెడ్డి సృజన,స్వర్ణ పతకం (గోల్డ్ మెడల్) సాధించడం జరిగిందని, సీనియర్ కోచ్ ఎం సుధాకర్ యాదవ్ మీడియా తెలియజేశారు.రెడ్డి సృజన గోల్డ్ మెడల్ సాధించడం పట్ల, బొబ్బిలి శాసనసభ్యులు ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన)ప్రత్యేకం గా అభినందించారు.ఆగస్టు నెలలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు,రెడ్డి సృజన అర్హత సాధించినట్లు కోచ్ ఎం సుధాకర్ యాదవ్ తెలియజేశారు.

## ఎంపీ అప్పలనాయుడుకు ఘన స్వాగతం



**విజయనగరం కలెక్టరేట్, జూలై 6, మేజర్‌న్యూస్:** విజయనగరం లోక్ సభ సభ్యునిగా పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారి విజయనగరం విచ్చేసిన శ్రీశ్రీ కలిశెట్టి అప్పలనాయుడుకి చెల్లూరు గ్రామం వద్ద విజయనగరం నియోజకవర్గ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాల యం అశోక్ బంగ్లాచేరుకొని పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీశ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజులికాళ్లకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. విలేఖర్ల సమావేశంలో నిర్వహిచిన పత్రికా సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడుశాసనసభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజులి లోకం మాధవి, నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి. రాజు సీనియర్ నాయకులు కె. త్రిమూర్తుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## డెంగీ వ్యతిరేక మాసోత్సవం

### నల్లి రవి కుమార్ ఆధ్వర్యంలో అవగాహన



**పోలాకి/నరసన్నపేట, జూలై 6, మేజర్ న్యూస్:** పోలాకి పి హెచ్ సి లో ఈ రోజు వైద్యాధికారి డా శ్రీనాథ్ పర్యవేక్షణలో డా నల్లి రవికుమార్, ఆరోగ్య విస్తారణాదికారి వ్యాధి పరిశోధకులు ఆధ్వర్యంలో డెంగీ అవగాహన సదస్సులు, ర్యాలీ నిర్వహించడ మైనది. ఈ సందర్భంగా డా రవి కుమార్ మాట్లాడుతూ డెంగీ వ్యాధి రకాలు, లక్షణాలు, వ్యాప్తి, వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యాధి నిర్ధారణ, చికిత్స గూర్చి సోదాహరణంగా వివరించారు. మానవాళి ని కబలిస్తున్న ఈ వ్యాధి అర్బో వైరస్ అనే క్రిమి వల్ల కలుగుతుంది. పగటి పూట కరిచే ఎడిస్ ఆడ దోమ (టైగర్)దోమ ద్వారా ఈ వ్యాధి రోగినుండి ఆరోగ్యవంతుని కి సంక్రమిస్తుందని ఉన్నట్టుండి అధిక జ్వరం రావడం, 2 కనుబొమ్మల మధ్య తల నొప్పి,కంటి లోపల నొప్పి కను కదలిక లు తగ్గడం,కండరాల, కీళ్ల నొప్పులు, ఆర్థల్జియా, మాయల్జియా, రక్త కణాలు ఎక్కువ సంఖ్యలో తగ్గడం మో.న వి వ్యాధి తీవ్ర స్థాయి లో రక్తకేశ నాళికలు చిట్లి రక్తం వివిధ అవయవాల నుండి చిమ్మడం ఈ వ్యాధి ప్రమాద స్థితి కి చేరుకుంటుంది దీనిని డెంగీ హిమరజిక్ ఫీవర్ గాను పిలుస్తారని అన్నారు. ప్లేట్ లెట్స్ కి ఈ వ్యాధికి ఏంతో సంబంధముంది.మన రక్తం లో 1.5 లక్షల నుండి 4.5 లక్షల వరకు ఉంటాయి. వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోతే రక్తస్రావం జరుగుతుంద ని, 40 వేల వరకు సాధారణంగా రక్తస్రావం జరగదని,30 వేలకు కొద్ది స్థాయి లోను,20 వేలకు పడిపోతే ఎక్కువస్థాయి లోను 10 వేలకు ప్లేట్ లెట్స్ పడిపోతే బ్లీడింగ్ విపరీతంగా జరుగునని తెలిపారు. ఎలిసా పరీక్ష ద్వారా వ్యాధి నిర్ధారణ జరుగును.దీనికి స్వంత చికిత్స చేయకూడదు. నొప్పి నివారణ మందులు, అస్ప్రిన్, బ్రుఫెన్ లు వాడకూడదని చెప్పారు. దోమల నివాసాల ను తొలగించుట, డ్రమ్ములు, పులకుండీ లను పరిశుభ్రం చేయాలని, నీటి నిల్వలు మీద మూతలు పెట్టాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం సిబ్బంది గ్రామస్థుల తో కలిసి డెంగీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ జరగడానికి ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ ఆరోగ్య శాఖ సిబ్బందితో మానవహారం నిర్వహించారు.కార్యక్రమంలో మంగళం శేఖర్ బాబు, బరాటం లక్ష్మి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి మరింత కష్టపడదాం

### : ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ఎన్ రాజు



**చోడవరం, జులై 6, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో చోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో 42 వేల 189 ఓట్లు మెజార్టీ సాధించామని, దీనికి సోషల్ మీడియా టీము, టిడిపి ,బిజెపి ,జనసేన నాయకులు, కార్యకర్తలు సహకారం, కృషి ఎంతో ఉందని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో చోడవరం నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన సోషల్ మీడియా టీం సభ్యులు ఎమ్మెల్యే రాజును శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయానికి కష్టపడిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి మరింత కష్టపడదామని పిలుపునిచ్చారు. అనంతరం చెవుడు, మూగ దివ్యాంగులు ఎమ్మెల్యేని కలసి ఘనంగా సత్కరించారు. 3 వేలు ఉన్న పెన్షన్ 6 వేల రూపాయలకు పెంచినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, విజయరామరాజుపేట మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు దొడ్డి కిషోర్, చోడవరం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, సోషల్ మీడియా టీం సభ్యులు వేగి వాసు, ఆళ్ల రామకృష్ణ, గోపీనాథ్, బంటు రాజు ,శివాజీ గొల్లవిల్లి, నమ్మి రాజు, అద్దూరు నాగేశ్వరరావు, ఆడారి శ్యాము తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కీ ఘననివాళులర్పించిన జీవిఎంసి డిప్యూటిమేయర్ కటుమూరి సతీష్



**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** ఈ రోజు నార్త్ నియోజకవర్గం పరిధిలో కోండవాలు ప్రాంతంలో స్థానికలు పిలుపుమేరకు ఈ రోజు డా.బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమనకి హజరైయిన జీవిఎంసి డిప్యూటిమేయర్ కటుమూరి సతీష్ విచ్చేసిన బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానకీ పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు మట్లడుతూ, బాబూ జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి, ఈ దేశంలో సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చిన వారిలో బాబూ జగ్జీవన్ ఒకరన్నారు, నేటి యువత ఆయన స్ఫూర్తితో అడుగులు ముందుకేయాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పేద్దలు, శోభనబాబు, సూకుమార్, కనకరాజు, కె.చిన్నా, బుల్లిబాబు స్థానికలు పాల్గోన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు



**అనందపురం, జులై 6, మేజర్‌న్యూస్:** ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ ఎం గంగు నాయుడు ఆదేశాలపై శనివారం మండలంలోని పాలవలస గ్రామం లో వున్న నాగ హనుమాన్ రొయ్యల కంపెనీ లో ఉద్యోగస్తులకు, కార్మికులులకు అవగహన సదస్సు నిర్వహించారు. పరిశ్రమ లో ప్రతీ శుక్రవారం నీటి నిల్వలు శుభ్రం చేసుకోవాలని, ఆ రోజు డ్రై డే పాటించాలని పి సాంబమూర్తి సూచించారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. కార్మికులు అంతా దోమతెరలు వాడటం వల్ల దోమకాటు కీ గురి అవ్వకుండా చూసుకోవచ్చని ఆయన తెలియజేసేరు. అలాగే వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అయన సూచించారు. ఎవరికైనా జ్వరం, వాంతులు విరోచనాలు వుంటే వెంటనే ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాకు రావాలన్నారు. డెంగ్యూ మాసం, స్టాప్ డయేరియా కార్యక్రమం ఆవశ్యకత నూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణ మోహన్, ఎం ఎల్ హెచ్ పీ సోనీ, అరోగ్య కార్యకర్త రమణ రమేష్, ఆశ ఎన్ .పాప హాజరయ్యారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**గాజువాక, జూలై 6, మేజర్‌న్యూస్:** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలో మరువలేనని గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు.డా.బాబు జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతదేశం ఉపప్రధాని స్వాతంత్ర సమర యోధుడు, రిజర్వేషన్ల పరిరక్షుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు పెదగంట్యాడ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక కాలం కేంద్రమంత్రిగా పనిచేసిన అపజయంలేని రాజకీయ నాయకుడని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు గంట్యాడ గురుమూర్తి , ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, మారేడుపూడి పరదేశి, మాటూరి శ్రీనివాస్ రావు, గంట్యాడ గోవింద్ రాజు, ములకలపల్లి ఈశ్వరరావు, కాకినాడ పెంటరావు,అనపర్తి వెంకటరమణ, కాకినాడ సింహాచలం, ములకలపల్లి వెంకటేష్,ఎల్లబిల్లి వెంకట్రావు, ములకలపల్లి వంశీ, టేకేటి శ్రీనివాస్, వంగళపూడి శ్రీను, కిల్లని ముసలయ్య,అంజూరి దీపక్, పైడికొండ, ఎల్లబిల్లి గోవిందరావు, కుమార్, దళిత నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన వీఆర్వోల సంఘ ప్రతినిధులు



**నరసన్నపేట, జూలై 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కలెక్టర్గా పదవీ బాధ్యతలు చేపట్టిన స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు మర్యాదపూర్వకంగా కలెక్టర్ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేసిన వీఆర్వోల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ళ అప్పలనాయుడు, వీఆర్వోల సంఘ జిల్లా అధ్యక్షులు వంజరాపు రమేష్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రగడ వేణుగోపాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కె. ప్రసాద్ జిల్లా అసోసియేషన్ ప్రతినిధి శాస్త్రి లతో కూడిన ప్రతినిధి బృందం శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ను జిల్లా రెవెన్యూ అధికారులు తరపున సత్కరించారు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి వీఆర్వోల సంఘ ప్రతినిధులు, వీఆర్వోలు రెవెన్యూ విధుల నిర్వహణలో ప్రభుత్వానికి తమ సంపూర్ణ సహకారం అందజేస్తామని, విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేస్తూ రెవెన్యూ శాఖ తరపున ప్రజలకు అందించే సేవలను సంపూర్ణ సహకారంతో అందించేందుకు వీఆర్వోలు కృషి చేస్తారని రాష్ట్ర వీఆర్వోల సంఘ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ అప్పలనాయుడు ఈ సందర్భంగా అన్నారు.

## చెరువు దుర్వాసనకు శాశ్వత పరిష్కారం చూపాలి

### : పిట్ట సురేష్



**భీమునిపట్నం, జులై 6, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధి ఒకటవ వార్డులో చిట్టివలస చెరువు నుండి వెలువడే దుర్గంధంతో చెరువు పరిసర ప్రాంత ప్రజలందరూ తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ దుర్వాసనతో ఎటువంటి వ్యాధులు ప్రబలుతాయో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కొరకు తగు ప్రణాళికలు రూపొందించమని జోనల్ కమిషనర్ ని పిట్ట సురేష్ కోరగా, జోనల్ కమీషనర్ కనకమహాలక్ష్మి చెరువును పరిశీలించి దుర్గందానికి కారణాలు తెలుసుకున్నారు. గత మూడు రోజుల నుండి వస్తున్న దుర్వాసనకు పబ్లిక్ హెల్త్ అధికారులతో నీటిలో బ్లీచింగ్ ను కలిపామని, రెండవ రోజు దుర్వాసన కారణమైన చెత్తను కొంత మేరకు తీసి వేయించడం జరిగిందని, అలాగే చెరువు నుండి బయటకు నీరు పోయే ఔట్ ఫ్లో వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించి ప్రస్తుతానికి తాత్కాలిక పరిష్కారం చేశామని , మిగిలిన ఇతర శాఖల సమన్వయంతో శాశ్వత పరిష్కారానికి తగు ప్రణాళిక రూపొందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ అధికారులు మహాలక్ష్మి నాయుడు, సచివాలయ సెక్రటరీలు, తెలుగుదేశం నాయకులు ఆళ్ల రామకృష్ణ, పళ్ళ అప్పలకొండ, భీమవరపు ప్రకాష్, పెండ్యాల మహేష్, పిట్ట రామారావు తదితరులు పాల్గొన్నారు

## జీవీఎంసీ 1వ వార్డులో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుక



**తగరపువలస, జూలై 6, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం జివిఎంసి 1వ వార్డులో పెట్రోల్ బంకు సెంటర్ వద్ద డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని బిజెపి భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు ఆధ్వర్యంలో, గంటా రవితేజ ముఖ్య అతిదిగా పాల్గొని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడుతూ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించిన హిందు మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, కలకత్తా విశ్వవిద్యాలయం నకు అతి పిన్న వయసులోనే కులపతిగా పనిచేసి, జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా పనిచేసి, 1949లో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెసు పార్టీ నుంచి తప్పుకొని అక్టోబర్ 21, 1951 న భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించి, దేశం మొత్తానికి ఒకే విధమైన పౌర స్మృతి ఉండాలని ఉద్ఘాటించి, కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370 రాజ్యాంగ ప్రకరణపై వ్యతిరేకత చూపించి, ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానమంత్రులు, రెండు జాతీయ పతాకాలు ఉండటాన్ని సహించలేమని, 1953లో మే 11 న కాశ్మీర్ లో నిరాహార దీక్ష కు వెళ్ళి అరెస్టు అయ్యి, జూన్ 23, 1953 న కస్టడీలోనే ప్రాణాలు వదిలి బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిక్కాల విజయ్, బిజెపి 1వ వార్డు అధ్యక్షుడు ఐనాడ మాధవ్, బిజెపి నాయకులు పంపాన శ్రీధర్, గుజ్జు రాము, టిడిపి నాయకులు కొప్పల రమేష్, తమ్మిన సూరి బాబు, పిట్టా సురేష్, చిలకా నర్సింగరావు, దొంతల పైడిరాజు, పిళ్ళా రాజేష్, నరవ రామారావు, చెన్నా దేముళ్ళు, బెల్లాన నూకరాజు, గరే సదానంద తదితరులు పాల్గొన్నారు.

## గీతం డిగ్రీ, పీజీ సైన్స్ కోర్సుల అడ్మిషన్లు

### జులై 14న ప్రవేశ పరీక్ష



**విశాఖపట్నం, జులై 6, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న డిగ్రీ, పిజి కోర్సులలో ప్రవేశానికి ఈ నెల 14వ తేదీన గీతం అడ్మిషన్ టెస్ట్ (గ్యాట్) నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కృష్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి తెలిపారు. శనివారం తేది:06-07-2024న ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రవేశ పరీక్షకు సంబందించిన వివరాలను తెలియజేశారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఎన్విరాన్‌మెంటల్ సైన్సెలలో 4 సంవత్సరాల బిఎస్సీ(ఆనర్స్) కోర్సులు, 3సంవత్సరాల బిసిఎ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే అప్లైడ్ మేథ్స్, బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటా సైన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెలలో 2 సంవత్సరాల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశానికి జుల్కె 12వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని, వివరాల కోసం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని సంప్రదించాల్సిందిగా సూచించారు. గ్యాట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోదలచిన వారు గీతం వెబ్ సైట్‌ను పరిశీలించవచ్చునన్నారు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా ప్రభుత్వ ఉమ్మడి ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారు, క్యూట్, జేఇఇ వంటి జాతీయ స్థాయి పరీక్షలలో ఉత్తీర్ణత పొందిన వారు తమ ర్యాంక్ కార్డులతో నేరుగా ప్రవేశాలు పొందవచ్చునని సూచించారు. ప్రతిభ గల విద్యార్థులకు గీతం స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నట్లు వెల్లడిరచారు.

**అధునాతన ప్రయోగశాలలపై డిగ్రీ, పిజి విద్యార్థులకు శిక్షణ :**

నూతన విద్యా విధానంలో భాగంగా నిర్వహిస్తున్న 4 సంవత్సరాల బిఎస్సీ డిగ్రీ కోర్సు పూర్తి చేసిన వారు నేరుగా పి.హెచ్.డి కోసం ధరఖాస్తు చేసుకోవచ్చునని డీన్ ప్రొఫెసర్ కృష్ణ తెలిపారు. డిగ్రీ కోర్సు నుంచి నేరుగా పరిశోధక విద్యార్థిగా మారే క్రమంలో విద్యార్థులకు అత్యున్నత ప్రయోగశాలలో పని చేసే అనుభవం ఉపయోగడుతుందని ఈ కారణంగా గీతంలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్రత్యేక ప్రయోగశాలలు నెలకొల్పామన్నారు.

అలాగే సెంట్రల్ రీసెర్చి ల్యాబ్స్, మూర్తి ల్యాబ్స్ వంటివి విద్యార్థులకు అంతర్జాతీయ పరిశోధన శాలలపై అవగాహన పెంచుకునేందుకు ఉపయోగపడతాయన్నారు. గీతం నిర్వహిస్తున్న సైన్స్ కోర్సులను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు.

### గీతా ప్రచార సాధకులు గీతా గాన గంధర్వ

## ఎండూరి కృష్ణమూర్తికి ఘన సన్మానం



**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు, విశాఖపట్నం, వన్ టౌన్ నందు ఉన్న గీతా ప్రచార సమితి వ్యవస్థాపకులు ఎండూరి. కృష్ణమూర్తిని, మట్టపల్లి చలమయ్య తనయులు మట్టపల్లి. హనుమంతరావు, యువ నాయకులు ద్రోణం రాజు. వాత్సవ్ చేతుల మీదుగా ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గీతా ప్రసార సమితిలో కోశాధికారిగాను, అధ్యక్షులుగాను, ప్రస్తుతం గౌరవ అధ్యక్షులుగా 25 సంవత్సరాలు సేవ చేశారు, లక్ష మంది విద్యార్థులకు గీతా పారాయణం నేర్పించారు. నిత్యం బాల, బాలికలకు యోగ, గీతా, వేద, గణితం నేర్పించారు.8 గీతా శిక్షణ శిబిరాల్లో 397 మందికి గీతా పారాయణ శిక్షణను ఇచ్చారు. అమెరికా వెళ్ళినప్పుడు ఇండియానా స్టేట్ శివాలయంలో గీతా ప్రథమ అధ్యాయం పై ప్రవచనం చేశారు, అని ఆయన తెలిపారు. సేవా రత్న , గీతా గాన గంధర్వ కృష్ణమూర్తి ని సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నామని సంస్థ అధ్యక్షులు అప్పారావు తెలిపారు. అనంతరం కృష్ణమూర్తి గారికి సంస్థ సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు పాద పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గజపతి స్వామి, పైడి రాజు, అప్పలకొండ, బానోజీరావు, నల్ల రాజు మొదలైన వారు పాల్గొన్నారు.

## విధులకు ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు బై బై..

### 17 నెలల జీతం బకాయిలు చెల్లించాలని డిమాండ్



**అనకాపల్లి, జూలై 6, మేజర్‌న్యూస్:** ఏపీ కమ్యూనిటీ నేచరల్ ఫార్మింగ్ ఉద్యోగుల 17 నెలల జీతం బకాయిలు చెల్లించాలని జిల్లా ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి, విధులు బహిష్కరిస్తున్నట్టు శనివారం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ముందుగా సిఐటియు కార్యాలయంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ శంకర్రావు, జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ సేంద్రియ వ్యవసాయ శాఖను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, కేంద్ర నిధులతో ఈ ప్రకృతి వ్యవసాయ పథకం నడుస్తుందని అన్నారు. జిల్లాలో 351 మంది ఉద్యోగులు ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్నారని, వీరికి గత 17 నెలలుగా వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, జతం లేకపోతే కుటుంబాలు ఎలా గడుస్తాయని గ్రామాలు మండలాలు తిరిగి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న వీరికి జీతాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని మండిపడ్డారు. జీతాలకై అనేకమార్లు అధికారులకు తెలియజేసిన సమస్య పరిష్కారం చేయకపోవడంతో, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేటి నుండి ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు విధులు బహిష్కరిస్తున్నట్టు ప్రకటించి అధికారులకు తెలియజేశారని అన్నారు. గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తూ రైతులకు అవగాహన కల్పిస్తూ శిక్షణా కార్యక్రమాలు ద్వారా రసాయనిక ఎరువులు, పురుగు మందులు లేని పంటలు పండించాలని రైతులకు చైతన్యం కల్పిస్తూ పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు గత 17 నెలలుగా జీతాలు లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. వీరికి పిఎఫ్, ఈఎస్ఐ, ట్రావెలింగ్, అలవెన్స్ కూడా లేవని కావున తక్షణమే బకాయిలు చెల్లించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి నాగేశ్వరరావు, కార్యదర్శి జి బుజ్జమ్మ, కే దేవి, ఎం శేషారత్నం, ఎస్ నాగేశ్వరరావు, ఎం వెంకటలక్ష్మి, 24 మండలాల నుండి ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు పాల్గొన్నారు. జీతాలు సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా ఉద్యోగులు హెచ్చరించారు.

## ఎముకలు, నరములు ఉచిత వైద్య పరీక్షల శిబిరంకు విశేష స్పందన



**నర్సీపట్నం అర్బన్, జూలై 6, మేజర్‌న్యూస్:** స్థానిక రామచంద్ర హాస్పిటల్ లో డాక్టర్ పి.అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఎముకలు, నరముల సంబంధిత ఉచిత వైద్య పరీక్షల శిబిరం విజయవంతమైంది. 176 మంది రోగులకు ఈ శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. సుమారు 2వేల రూపాయల ఖర్చు అయ్యే బి ఎం డి పరీక్షను రోగులకు ఉచితంగా నిర్వహించారు. అంతేకాక నరముల పనితీరు పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ఎముకల దృఢత్వానికి, ఎదుగుదలకు విటమిన్ డి, కాల్షియం ఎంతో అవసరమన్నారు. ఒకప్పుడు 50 ఏళ్లు పైబడిన వారిలోనేఎముకలు, కీళ్ళ కు సంబంధించిన వ్యాధులు ఉండేవని, మారిన జీవన శైలి వల్ల చిన్న వయసులో కూడా కీళ్లవ్యాధులు గుర్తిస్తున్నామన్నారు. కీళ్లవ్యాధి తీవ్రతరం కాకముందే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని తగిన వైద్యం పొందాలన్నారు. నర్సీపట్నం, మరియు పరిసర పట్టణాల్లో గత ఐదు సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, పేదల కోసం ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖకు చెందిన ఎముకల, నరముల పరీక్షల నిపుణులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత రాబిస్ టీకాలకు విశేష స్పందన

### - 552 పెంపుడు కుక్కలకు రాబిస్ టీకాలు
### -చోడవరం ఏ.డి, డాక్టర్ వి. చిట్టి నాయుడు



**చోడవరం, జులై 6, మేజర్‌న్యూస్:** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా శనివారం పెంపుడు కుక్కలకు నిర్వహించిన ఉచిత రాబిస్ టీకాలు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. చోడవరం పట్టణంలోని పశు వైద్యశాల తో పాటు, మండలంలోని గోవాడ, గవరవరం, అడ్డూరు, బుచ్చయ్యపేట మండలంలో బుచ్చయ్యపేట , రాజాం, వడ్డాది పశు వైద్యశాలల్లో మొత్తం 552 పెంపుడు కుక్కలకు టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యశాల ఇంచార్జ్ ఏ.డి, డాక్టర్ వి .చిట్టి నాయుడు తెలిపారు. జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు రాబిస్ టీకాలు వేయడంపై గత నాలుగు ,ఐదు రోజుల నుండి విస్తృత ప్రచారం చేయడంతో మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం మండలం అడ్డూరు పశు వైద్యాధికారి డాక్టర్ టి. ప్రశాంత్ కుమార్, గోవాడ పశువైద్యాధికారిని డాక్టర్ లిఖిత, గవరవరం పశువైద్యాధికారి అచ్యుత రావు, బుచ్చయ్య పేట పశువైద్యాధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, రాజాం పశు వైద్యాధికారి డాక్టర్ రాము, వడ్డాది పశువైద్యాధికారి డాక్టర్ వాత్సవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోం మంత్రిని కలిసిన కలెక్టర్ విజయ్ కృష్ణన్



**పాయకరావుపేట, జులై 6, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ను అనకాపల్లి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కృష్ణన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్. రాయవరం మండలం కోనవాని పాలెం క్రిష్ టౌన్షిప్ లో వంగలపూడి అనిత స్వగృహంలో జిల్లా కలెక్టర్ ఆమెను కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బాబూ జగ్జీవన్ సేవలు మరువలేనివి

### మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** బాబూ జగ్జీవన్ రాం సేవలు మరువలేనివని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. బాబూ జగ్జీవన్ వర్ధంతి సందర్భంగా విశాఖలోని వైసీపీ కార్యాలయంలో నేతలంతా హాజరై తొలుత ఆయన చిత్రపటానికి పులమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ఈ దేశంలో సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చినవారిలో బాబూ జగ్జీవన్ ఒకరన్నారు. నేటి యువత ఆయన స్ఫూర్తితో అడుగులు ముందుకేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, పలువురు కార్పొరేటర్లు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## గో కార్ట్‌లో బుజ్జీ సందడి



**అనందపురం, జులై 6, మేజర్‌న్యూస్:** కల్కి సినిమాలో హీరో ప్రభాస్ ఉపయోగించిన కారు బుజ్జిని శనివారం మండలంలో వెల్లంకి లొగల గో కార్ట్ వద్ద చోటో మహారాజ్ మినీ థియేటర్‌లో సినిమా ప్రదర్శిస్తున్న నేపథ్యంలో ఇక్కడికి తీసుకొచ్చినట్లు తెలిపారు, బుజ్జిని చూసేందుకు అభిమానులు సందడి చేసి అనంతరం సెల్ఫీల, తీసుకొనిద్వారా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి ఆనందం పొందారు. సినిమాలో ప్రభాస్ ఉపయోగించిన కారును రియల్‌గా చూడడం చాలా ఆనందంగా ఉందని అభిమాని తెలిపారు అలాగే శనివారం రాత్రితొ మ్మిది గంటల వరకు ఇక్కడే ఉంటుందని గోకార్ట్ చైర్మన్ వెంకటరమణ ఆనంద్, తెలిపారు.

## ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి

### -వసతి గృహాల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి
### -అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ర్యాలీ




**నర్సీపట్నం అర్బన్, జూలై 6, మేజర్‌న్యూస్:** సాంఘిక సంక్షేమ, గిరిజన, బీసీ విద్యార్థి వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత వ్యవసాయ మరియు గ్రామీణ కార్మిక సంఘం ( ఏ ఐ ఏ ఆర్ ఎల్ ఏ )ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను ఉద్దేశించిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐ ఏ ఆర్ ఎల్ ఏ సంఘం జాతీయ కార్యదర్శి పిఎస్ అజయ్ కుమార్ మాట్లాడుతూ, సాంఘిక, గిరిజన, బీసీ విద్యార్థి వసతి గృహాలకు గత ఆరు నెలలుగా జిల్లాలో నిధులు విడుదల కాలేదని, రెండు నెలల నిధులు విడుదల చేయడానికి అధికారులు సమయతమవుతున్నారని తెలిసిందన్నారు. ఇది వసతి గృహాల నిర్వహణపై ప్రతికూల ప్రభావం, ఆహార నాణ్యత, ప్రమాణాలపై దుష్ప్రభావం చూపిస్తుందన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ గా జిల్లా కలెక్టర్ ఉన్నందున సమస్యలపై పూర్తి అవగాహన ఉంటుందని ఆయన అన్నారు. అంతేగాక రిటైర్ అయిన ఉద్యోగుల స్థానాలలో కొత్త వారితో భర్తీ చేయాలని డిమాండ్. కొంతమంది వార్డెన్లు సొంత నిధులతో వసతి గృహాలను నిర్వహించుకుంటూ వస్తున్నారన్నారు. జూన్ నెలలో విద్యా సంవత్సరం మొదలు కావడంతో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, దీంతో ఉన్న వసతులతోనే విద్యార్థులు సర్దుబాటు చేసుకోవాల్సి వస్తుందని గుర్తు చేశారు. వీటన్నిటిపై జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యుడు సవరాల గణేష్, ఏ ఐ ఏ ఆర్ ఎల్ ఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోసూరి రాజు, వసతి గృహాల విద్యార్థుల తల్లిదండ్రులు దుంప ప్రసాద్, గోరా సూరిబాబు, ఈదల ఆదిలక్ష్మి, తుర్రె రవి, కేదారి దేవి తదితరులు పాల్గొన్నారు.

పేటలో ఘనంగా భారత మాజీ ఉప ప్రధాని

# బాబు జగజ్జీవన్ రావ్ వర్ధంతి



**పాయకరావుపేట, జూలై 6, మేజర్‌న్యూస్:** భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వతంత్ర సమరయోధులు రాజకీయ దురంధరుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా స్థానిక చిత్రమందిర్ థియేటర్ వద్ద గల శ్రీ వీరాంజనేయ రిక్షా సంఘం సెంటర్ వద్ద నాయకులు చలికే గోవిందరావు, ఆరుగుల అప్పలకొండ, మంజులూరి దుర్గాప్రసాద్, ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు తుమ్మలపల్లి కుమార్,సలికే గోవిందరావు లు మాట్లాడుతూ భారతదేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి భారతదేశ అభివృద్ధికి తోడ్పడిన డాక్టర్ బాబు జగజ్జీవన్ రావుకు భారతరత్నవ్వాలని అలాగే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలని ఆయన ఆశయాలు అనుగుణంగా అన్ని దళితవాడల లో బాబు జగజ్జీవన్ రావ్ పేరు పై గ్రంథాలయాలను నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరాధ్యక్షులు తుమ్మలపల్లి లక్ష్మణరావు పట్టణ అధ్యక్షులు ఇందు గుపల్లి రమణ,మసురుపా మని తల్లి,పిల్లి కృష్ణ, కాపారపు సత్యనారాయణ,మసురుపా తలుపులు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ



**కే.కోటపాడు, జూన్ 6, మేజర్‌న్యూస్:** డెంగ్యూ నివారణపై అందరూ అవగాహ న కలిగి ఉండాలని మండలంలోని, లంకవానిపాలెం ప్రాథమిక, ఆరోగ్య కేంద్రం, హెల్త్ సూపర్వైజర్. జవ్వాది సన్యాసిరావు పేర్కొన్నారు. డెంగ్యూ, నివారణ మాసం సందర్భంగా కొరువాడ ,ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు, రక్త పరీక్షలు చేసి ర్యాలీ నిర్వహించారు. నెలరోజులపాటు డెంగ్యూ ,డయేరియా, మలేరియా , వ్యాధులపై, అలాగే, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతల పట్ల, ప్రజలకు అవగాహన ,కల్పిస్తామ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, పి చంద్రకళ, వై. రాము పాల్గొన్నారు.

# పెంపుడు కుక్కలకు బేబీస్ టీకాలు తప్పనిసరి

**పశు సంవర్ధక శాఖ అల్లూరి జిల్లా జాయింట్ డైరెక్టర్ నరసింహులు**



**డుంబ్రిగుడ, జూలై 6, మేజర్‌న్యూస్:** పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని జె డీ నరసింహులు చెప్పారు. శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా డుంబ్రిగుడ పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఉచితంగా రేబీస్ వ్యాధి నిరోధక టీకాలను కుక్కలకు జేడీ నరసింహులు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకలు కుక్కలు ఉన్న అందరూ కూడా టీకాలు వేయించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజశ్రీ, సిబ్బంది సుబ్బారావు, త్రినాధ రావు, సంజీవ్, అనంతరావు, రత్నం, మనోజ్ కుమార్, జానకి, తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణాల ఉపయోగించండి

# కుటుంబ సభ్యులకి బాధపెట్టకండి

**-శిరస్త్రాణాల వలన మేలు తప్ప కీడు లేదు**

**-ఇకముందు కఠిన చర్యలు కూడా శిరస్త్రాణము లేని ప్రతిసారి రూ.1000 జరిమాన అమలు**



**శ్రీకాకుళం, జూలై 6, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనదారులు రక్షిత శిరస్త్రాణం (హెల్మెట్), మోటారు వాహనాల చట్టం, దాని క్రింద రూపొందించిన నియమాలు, శిక్షాపరమైన నిబంధనలు మొదలైన వాటి యొక్క దుష్ప్రభావాల గురించి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశం మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు కోర్టు సిబ్బందులు, న్యాయవాదులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో శిరస్త్రాణం (హెల్మెట్), మోటారు వాహనాల చట్టం, దాని క్రింద రూపొందించిన నియమాలు తెలిపి వాటిని వినియోగించకపోవడం వలన జరిగే దుష్ప్రభావాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాశ్వత లోక్ ఆదాలత్ చైర్మన్ జి. జ్ఞాన సువర్ణ రాజు, సివిల్ జడ్జి- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడు, ప్రెసిడెంట్, జిల్లా బార్ అసోసియేషన్, కె. ఈశ్వర రావు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పెన్నుల వితరణ



**శ్రీకాకుళం, జూలై 6, మేజర్‌న్యూస్:** 22వ డివిజన్ పరిధిలోని చంపాగల్ వీధి ఉప్పర్ ప్రైమరీ స్కూలులో ముస్లిం సోదరులు షాను,సర్దార్,షానవాజ్, ఆలీజాన్,సహకారంతో పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ కార్యక్రమం మాజీ కౌన్సిలర్ ,కాపు సాధికారత కార్పొరేషన్ డైరెక్టర్ సీనియర్ తెలుగుదేశం నాయకులు పాండ్రంకి శంకర్ చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమములో. కొన్నా వీధి డివిజన్ ఇన్చార్జి బలగ శివ ప్రసాద్, కిల్లం శెట్టి సత్యనారాయణ పైడి బాబు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి దివంగత సీఎం వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి

**పిసిసి జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్**

**పాయకరావుపేట, జూలై 6, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల పక్షపాతి అని,ఆయన 75వ జన్మదినోత్సవం సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరించుకోవాల్సిన అవసరం ఉందని పి.సి.సి జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ పేర్కొన్నారు. విజయవాడలో లో జులై 8వ తేదీ వై.ఎస్.ఆర్ జన్మదినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. దీనికి సంబంధించి పాయకరావుపేట లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లో శనివారం ఆ?యన మీడియాతో మాట్లాడుతూ వర్తమాన రాజకీయ నేతల్లో,సంక్షేమంతో ప్రజల మనసుల్లో తనదైన ముద్ర వేసిన ఘనత ఒక్క వై.ఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు.ఓటమి ఎరుగని నేతగా,ఆరుసార్లు ఎమ్మెల్యే గా గెలిచి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి 108,ఫీజు రీ ఎంబర్స్ మెంట్,రాజీవ్ ఆరోగ్య శ్రీ,ఉచిత విద్యుత్,డ్వాక్రా రుణాలు,మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు వంటి వాటిని పేదలకు ఇచ్చి వారికి బంగారు భవితను అందించారని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జులై



8వ తేది నిర్వహించనున్న వైఎస్ఆర్ జయంతి వేడుకల పోస్టర్ ను జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నేతలతో పాటు జాతీయ స్థాయి నేతలు వివిధ రాష్ట్రాలకు చెందిన వైఎస్ఆర్ అభిమానులు,ఆప్తులు జననేత జయంతి ఉత్సవాల్లో పాల్గొంటారని అందరికీ ఇదే మా ఆహ్వానం అని అన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ పోలవరపు అప్పలరాజు,తవ్వ వీర్రాజు తాతీలు,ప్రసాదు,కుమారు నాగేశ్వరావు,సత్తిరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9న ఉపాధి పనులుపై ప్రజావేదిక

**-ఏపీవో మండల గౌరీనాథ్, ఎస్ ఆర్ పి బూక దాసులు వెల్లడి**

**-ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక**



**గరుగుబిల్లి, జూలై 6, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధి ంచి గ్రామపంచాయతీల్లో చేపట్టి న తనిఖీలు పూర్తి కావచ్చి న నేపథ్యంలో ఈనెల 9వతేదీన మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయం ఆవరణలో ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్, సామాజిక తనిఖీ విభాగం ఎస్ ఆర్ పి బూక దాసులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏపీవో గౌరీనాథ్, ఎస్ ఆర్ పి దాసులు స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఈఏడాది మార్చి 31వ తేదీ వరకు జరిగిన పనులకు సామాజిక తనిఖీలను గ్రామ పంచాయతీల పరిధిలో సామాజిక తనిఖీ బృందం సభ్యులు నిర్వహించడం జరిగిం దని వెల్లడించారు. గ్రామ పంచా యతీల పరిధిలో చేపట్టిన ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీలకు సంబంధించి 11 మంది డిఆర్పీలు తోపాటు గ్రామ స్థాయి సామాజిక తనిఖీలు చేపట్టడం జరిగిందని పేర్కొ న్నారు. గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో 16 కోట్ల 62 లక్షల రూపాయలతో చేపట్టిన పనులతో పాటు గ్రామ సచివాలయాల భవ నాలు తదితర మెటీరియల్ తో చేపట్టిన పనులు రెండు కోట్ల 54 లక్షల రూపాయలు పనులకు సంబంధించి సామా జిక తనిఖీలను తనిఖీ బృందం సభ్యులు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారని పేర్కొ న్నారు. చెరువుల అభివృద్ధి పనులుతో పాటు గ్రామ సచి వాలయాల భవనాలు, తదితర పనులను ఉపాధిహామీ పథకం నిధు లతో చేపట్టడం జరిగింద న్నారు. ప్రజావేదిక కార్యక్రమానికి ప్రజాప్రతినిధులతో పాటు సంబం ధిత శాఖల అధికారులు హాజరు కావాలని ఏపీవో గౌరీనాథ్ కోరారు.

# కీర్తిశేషులు మొకర నారాయణ రావు 12వ వర్ధంతి

**భీమునిపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ కళాశాల కాళ్ళవీధి వద్ద ఉన్న నాగవంశీయుల కుల పెద్ద భీమిలి పురపాలక సంఘం కౌన్సిలర్ గా, వైస్ చైర్మన్‌గా, ఉడా డైరెక్టర్‌గా, వ్యవసాయ మార్కెటింగ్ ఛైర్మన్‌గా పలు ఉన్నత స్థాయి పదవులు అధిరోహించి రాష్ట్ర నాగవంశం నాయకులుగా కులస్థులు అందరినీ ఆకట్టుకున్న కీర్తిశేషులు స్వర్గీయ మొకర నారాయణ రావు వర్ధంతి సందర్భంగా నాగవంశం నాయకులు, నారాయణ రావు కుటుంబ సభ్యులు ఆధ్వ ర్యంలో ఆయన నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘణంగా నివాళులు అర్పించడమైనది. స్వర్గీయ నారాయణ రావు పార్టీలకు అతీతంగా, కులమతాలు కు అతీతంగా ఆయన ప్రజలు కు ఎంతో ప్రాధాన్య తను సంతరించుకున్న మహోన్నత వ్యక్తిత్వం గల నాయకుడని నిస్వార్థం తో ఆయన ఎనలేని సేవలు అందించిన దార్శనికుడు అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరు వీధులు నాగవంశం కుల పెద్దలు కంటుభుక్త ముత్యాలరావు, కంటుభుక్త రామానాయుడు, గాడు సన్యాసి నాయుడు, సంకురు భుక్త జోగారావు, సంకురుభుక్త రవి, చిలకా వెంకటరమణ, గాడు పైడిరాజు, కనకల సన్యాసినాయుడు, కాళ్ళ రామ కృష్ణారావు, బక్క గణేష్, గాడు ఆనంద్,



లచ్చుభుక్త మురళీ, సుంకర లక్ష్మణరావు, సుంకర శ్రీనివాస్, కంటుభుక్త శ్రీనివాస్, అప్పికొండ నూకరాజు, కనకల అప్పలనాయుడు, అప్పికొండ నర్సింగరావు, అప్పికొండ ఆది బాబు, అప్పికొండ బాలకృష్ణ, అప్పికొండ కుమార్, కాళ్ళ శివ నారాయణ రావు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి



**పాయకరావుపేట, జూలై 6, మేజర్‌న్యూస్:** మండలంలోని అరట్లకోట గ్రామంలో శనివారం భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్. సి కోలనీలోని కమ్యూనిటీ హాలు వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు,ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట మండల అధ్యక్షుడు కుందూరు కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు అందచేశారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సందడి చేశారు. డప్పు కళాకారుల డప్పు వాయిద్యాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా గ్రామంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి కూడా పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పులగపూరి అప్పలనర్స , టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టా శ్రీను, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మల గణేష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల బాబ్జీ, జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మేటి చరణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కుందూరు అజయ్ ప్రశాంత్, నందిక రవికుమార్, అనంతరవు రాజు, నందిక వినయ్ కుమార్, ఆరుగుల జార్జి, మొయ్యేటి వీరబాబు, ఆరుగుల రాజు, గంపల గణేష్ , మొయ్యేటి వీరన్న, కుందూరు తాతారావు, నందిక సూరయ్య, ఎమ్మెల్యే అప్పారావు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# బుడ్డివలస అగ్రహారంలో అభివృద్ధి నిధులు ఏమయ్యాయని ఎంక్వైరీ జరపాలి

**పద్మనాభం, జూలై 6, మేజర్‌న్యూస్:** మండలంలో బుడ్డివలస అగ్రహారం పంచాయతీలో అభివృద్ధికి వచ్చిన నిధులు ఏమయ్యాయని ఎంక్వైరీ జరపాలని గ్రామ మాజీ ‐ఎంపీటీసీ పిన్నింటి జగన్నాదం, గ్రామ నాయకుడు పైల శ్రీనివాసరావు, తదితరులు మండల పరిషత్ పంచాయతీ విస్తరణ అధికారి కుమారకు ఫిర్యాదు చేసారు. శనివారం గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తారని కార్యదర్శి చెప్పిన మేరకు గ్రామ ప్రజలు ఉదయం గ్రామ రచ్చబండ వద్దకు తరలి వచ్చారు. అయితే తమ సమస్యలను విన్నవించుకుందామని వస్తే మధ్యాహ్నం మూడు గంటల వరకు సర్పంచ్ పిన్నింటి సూర్యనారాయణ గ్రామ సభకు రాకపోవడం వల్ల కార్యదర్శి గ్రామ సభ నిర్వహించలేదు. దీంతో ప్రజలు నిరుత్సాహంతో ఇంటిముఖం పట్టారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే గత మూడు సంవత్సరాల నుండి గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, ఈ నిధులపై దర్యాప్తు చేసి స్వాహ చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు



కోరారు. అయితే గ్రామ సభ నిర్వహించకపోవడం వల్ల రోజంతా పనులు మానుకొని ఉన్న ప్రజలు గ్రామ సర్పంచపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాబు జగజ్జీవన్ రాం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును

# నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి

**-పోలవరం కి సోమవారం ఓకే ఉత్తరాంధ్రకు కనీసం ఆదివారం అయినా కేటాయించాలి**

**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్య**



**విజయనగరం కలెక్టరేట్, జూలై 6, మేజర్‌న్యూస్:** బాబు జగజ్జివన్ రావు 38వ వర్ధంతి సందర్భంగా స్థానిక అమర్ భవనం నందు రైతు సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి బుడిత అప్పలనాయుడు అధ్యక్షత వహించారు ముందుగా జగజ్జీవన్ రావ్ చిత్రపటానికి పూల మాలు వేసిన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ పాలకపక్షాలు స్పందించి పోలవరానికి ఇచ్చే ప్రాధాన్యతను ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కూడా ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాలకుల నిర్లక్ష్యానికి ఉత్తరాంధ్ర వెనుకబాటు తనమే ఒక నిదర్శనం. గోదావరి నదిపై పోలవరం వద్ద ప్రారంభించబడిన బహుళార్థక ప్రాజెక్ట్ నుండి ఎడమ ప్రధాన కాలువ ద్వారా విశాఖపట్నం 3.21లక్షల ఎకరాలు, విజయనగరం నాకు 3.9 4 లక్షల ఎకరాలు, శ్రీకాకుళం జిల్లాల్లో 85 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వవలసి ఉన్నది. తే.16.6.20ది వెలువడిన జీవో నెంబర్ 40 ప్రకారం రూ 17050.20 కోట్లకు వ్యయం పెరిగిపోయినది.గత ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి ప్రాజెక్టుల ఊసే ఎత్తలేదని జనసేన పార్టీ శ్రీకాకుళం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు. ప్రస్తుత రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత అంటూ పోలవరం ప్రాజెక్టుకు ఇస్తున్న ప్రాధాన్యత ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు కూడా అంతే ప్రాధాన్యతనిచ్చే త్వరితగతిన పనులు పూర్తిచేసే ఉత్తరాంధ్ర రైతులకు భరోసా కోసం ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. గోదావరి నదిలో ఉభయ గోదావరి, కృష్ణ,గుంటూరు జిల్లాలలో పారుతున్న వాగులు, వంకలు ఒక్కటీ గోదావరి నదిలో కలియవు. ఎగువన ఉన్న మహారాష్ట్ర, తెలంగాణా లో ఉన్న చిన్న చిన్న వాగులు వంకలు నీటి వనరులు, మరియు ఉత్తరాంధ్రకు చెందిన సీలేరు, శబరి వంటి నదిలే కాక అనేక నీటి వనరులు గోదావరి నదిలో కలుస్తున్నాయి.అదే సందర్భంలో ఆ రాష్ట్రాలు వాటి హక్కులను పొందుతుండగా, మన ఉత్తరాంధ్రకు రావలసిన నీటి హక్కులను పొందటంలో పాలకులు మనలను వెనుకకు నెట్టేస్తున్నారని డప్పు శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు.

# పెంపుడు కుక్కలకు విధిగా వ్యాక్సిన్లు వేయించాలి

**-సహాయసంచాలకులు డాక్టర్ బి గణపతిరావు**

**-పాల్గొన్న పశువైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్, తదితరులు**



**గరుగుబిల్లి, జూలై 6, మేజర్‌న్యూస్:** కుక్కలను పెంపకం చేపడుతున్న యజమానులు క్రమం తప్పకుండా రేబీస్ వ్యాధి రాకుండా ఉండేలా టీకాలను వేయించాలని గరుగు బిల్లి ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి గణపతిరావు అన్నారు. మండల కేంద్రంలోని ఏరియా పశువైద్య శాలలో శనివారం జూనోసిస్ దినోత్సవంను నిర్వహించారు. ఈసందర్భంగా పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు టీకాలను వేశారు. అనంతరం ఏ డి డాక్టర్ గణ పతిరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 6వ తేదీన జూనోసిస్ దినోత్సవంను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మనుషుల నుంచి పశువులకు పశువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల గురించి తెలియజేశారు. ఈకార్యక్ర మంలో మండల పశుసంవ ర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, పశువైద్య సిబ్బంది మంత్రబుడ్డి శ్రీరా ములునాయుడు, దత్తి క్రాంతి, తది తరులు పాల్గొన్నారు.

## తోటపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**-దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం**

**-ఈ వో వి వి సూర్యనారాయణ వెల్లడి**



**గరుగుబిల్లి, జూలై 6, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తోటపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈసందర్భంగా ఉదయం సుప్ర భాతసేవ , ఆరాధన, మంగళ శాసనములు, విశేషహోమములు, తదితర పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్ప లాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవెంక టేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. అదేవిధముగా దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిం చామని దేవస్థానం కార్య నిర్వ హణాధికారి వి వి సూర్య నారాయణ వెల్లడించారు. ఈకా ర్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు , పెదారపు పోలిరాజు, వడ్డి మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు డాక్టర్ బాబు జగజీవన్ రాయ్

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలక మల్లి బాబు**



**చోడవరం, జులై 6, మేజర్‌న్యూస్:** బీహార్ రాష్ట్రంలో అట్టడుగు బలహీన వర్గ కుటుంబం లో జన్మించిన బాబు జగజీవన్ రాయ్ అకుంఠిత దీక్ష ,పట్టుదలతో ఉప ప్రధాని స్థాయికి ఎదిగి పలువురికి ఆదర్శంగా నిలిచి చిరస్మరణీయుడుగా గుర్తింపు పొందారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలక మల్లి బాబు అన్నారు. భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రాయ్ 38వ వర్ధంతి శనివారం నిర్వహించారు. పట్టణంలోని ఇందిరా కాలనీ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జగజీవన్ రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా మల్లి బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉత్తమ పార్లమెంటు సభ్యులుగా 40 సంవత్సరాలు దేశానికి సేవలందించారని, అటువంటి మహనుభావుని అడుగుజాడల్లో నడవాల ని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, వెంకటి, కోటేశ్వరరావు, అప్పారావు, వరలక్ష్మి పాల్గొన్నారు

## రాబిస్ వ్యతిరేక దినోత్సవంపై అవగాహన



**దేవరాపల్లి, జూలై 6, మేజర్‌న్యూస్:** కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆర్.రామలక్ష్మి ఆధ్వర్యంలో వరల్డ్ జూనోసెస్ డే (రే బీస్ వ్యతిరేక దినోత్సవం ) జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల పశు వైద్యశాఖాధికారిణి మంజూషా మండల విద్యా శాఖ అధికారి పడాల దాసు పెంపుడు జంతువులు వలన సంక్రమించే వ్యాధులు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి తెలిపారు. పెంపుడు జంతువులను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండేటట్లు చూడవలెనని ముందు జాగ్రత్త గా రేబిస్ టీకాలు వేయించవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాము, మాధవి, సత్యవతి, పూర్ణిమ, కొట్టాన రాంబాబు మాస్టారు, సూర్య మేడం తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యశాలలో జూనోసిస్ దినోత్సవం

**సహాయ సంచాలకులు: డాక్టర్ దినేష్ కుమార్**



**కే.కోటపాడు, జూలై, 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పశువైద్యశాలలో సహాయ సంచాలకులు, డాక్టర్ ,దినేష్ కుమార్, జూనోసిస్ ,దినోత్సవం. నిర్వహించారు .ఈ సందర్భంగా పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు .అనంతరం, ఏ డి, డాక్టర్ దినేష్ కుమార్ ,మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్, 6, తేదీన, జోనోసిస్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు . జూనో సిస్ ,దినోత్సవం ,సందర్భంగా రాబిన్ వ్యాధి సోకకుండా కుక్కలకు, వ్యాక్సిన్, వేశారు సందర్భంగా పెంపుడు కుక్కల యజమాలను ఉద్దేశించి మాట్లాడుతూ పెంపుడు కుక్కలతో చాలా జాగ్రత్తగా ఉండాలని, వాటి వల్ల కలిగే నష్టాలను ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి స్టాక్ అసిస్టెంట్ ఎస్.కె సమీరా, ఆఫీస్, సబార్డినేట్ ,ప్రవీణ్ కుమార్ ,పాల్గొన్నారు.

## విజయవంతంగా ప్రపంచ జూనే సేన్‌డే కార్య క్రమం



**తెర్లాం, జూలై 6, మేజర్‌న్యూస్:** ప్రపంచ జనేషన్ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు రాబిస్ వ్యాక్సిన్ వేసి విజయవంతంగా నిర్వహించారు .శనివారం స్థానిక పశు వైద్య కార్యాలయంలో పెంపుడు కుక్కలకు రాబిస్ వ్యాక్సిన్ వేశారు .డాక్టర్ జే నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికులు స్థానిక స్థానికేతర తమ పెంపుడు కుక్కలను యజమానులు తీసుకువచ్చి వ్యాక్సేన వేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రపంచ జ్యునేషన్‌దే సందర్భంగా పెంపుడు కుక్కలు ఉన్న యజమానులు తమ పరిధిలో గల సచివాలయం పశువైద్య కేంద్రాలకు వెళ్లి రాబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు.. పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పశువైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది పెంపుడు కుక్కల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



**రావికమతం, జులై 6, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం శ్రీనివాస ఫెర్టిలైజర్స్ దుకాణంపై వ్యవసాయ శాఖ, విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఉన్న ఎరువులు విత్తనాలు పురుగు మందులు నిర్దేశించిన కంపెనీలకు చెందినవి కానిది తనిఖీ చేశారు. రికార్డులు నిర్వహణ, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు తరల పట్టిక స్పష్టంగా లేకపోవడంపై షాపు యజమానిని మందలించారు . ఈ తనిఖీలో ఏ ఎస్ఆర్ జిల్లా ఎడి. సిహెచ్ కెవి చౌదరి, ఐ ఓ పి రవి ప్రసాద్,రంగాచారి, స్థానిక ఏవో డి రూప, తదితరులు పాల్గొన్నారు.

## తోగిరి ఎత్తిపోతల పథకం నిధులు మంజూరు

### కృతజ్ఞతలు తెలిపిన (ధర్మాన తేజ్ కుమార్)



**సారవకోట, జులై 6, మేజర్‌న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం తొగిరి ఎత్తిపోతల పథకం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కొన్ని సంవత్సరాలుగా మూతబడ్డంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించాలని ప్రధాన ఉద్దేశంతో ఎత్తిపోతల పథకాలు మన జిల్లాలో ఎక్కడెక్కడ మూలన పడ్డాయో వాటిని వెంటనే మరమ్మత్తులు చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని నిర్ణయంతో సారవకోట మండలానికి సంబంధించి తొగిరి ఎత్తిపోతల పథకం ట్రాన్స్ఫార్మర్ పాడవడంతో దాని మరమ్మత్తులు నిమిత్తం 8.35 లక్షల నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం సంతోషకరం.ఈ నిధులు విడుదలకు కృషిచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌరవిమానాయి శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి నా తరఫున మరియు రైతుల తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటునట్టు ఆంధ్రప్రదేశ్ టీడీపీ రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు ధర్మనా తేజ్ కుమార్ పేర్కొన్నారు.

## వీధి కుక్కలకు వేక్సిన్ వేసేదెవరు



**రావికమతం, జూలై 6, మేజర్‌న్యూస్ :** కుక్క కాటువలన మనుషులకు ర్యాబిస్ వ్యాధికి గురికాకుండా శనివారం పశువైద్య కేంద్రాల్లో యాంటీ రాబిస్ వేక్సిన్ వేసామని పశువైద్య కేంద్ర డాక్టర్లు గొప్పగా చెప్పుకుంటున్నారు. ప్రపంచ జునో సెస్ దినోత్సవం సందర్భంగా స్థానిక పశు వైద్య కేంద్ర అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయ పరిధిలో రోలుగుంట రావికమతం మండలాల్లో ఆరు పశువైద్య కేంద్ర పరిధిలో 140 పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ వేక్సిన్ వేసామని అసిస్టెంట్ డైరెక్టర్ టి. పుష్ప తెలిపారు. పెంపుడు కుక్కలతో పాటు వీధి కుక్కలకు వేక్సిన్ వేయడం ద్వారా రాబిస్ వ్యాధి వ్యాపిచెందదని తెలిసినప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రభుత్వం రేషన్ వాహనాలపై తొలగించని మాజీ సీఎం జగన్ చిత్రం



**లక్కవరపుకోట, జూలై 6, మేజర్‌న్యూస్:** రాష్ట్రమూలో వైసీపీ ప్రభుత్వము మారిపోయి టీడీపీ ప్రభుత్వము అధికారం లోకి వచ్చి నెల రోజులు కావస్తున్నా ఇంకా మండలం లో ప్రభుత్వ రేషన్ పంపినీ చేసే వాహనాల పై మాజీ సీఎం జగన్ బొమ్మను అధికారులు తొలగించక పోవడము తోటీడీపీ నాయకులూ అధికారులు కొంత అసహనం వ్యక్తము చేస్తున్నారు ఈ చిత్రాలను చూసి వైసీపీ నాయకులూ ఇది మా జగన్ పెట్టిన పథకం అందుకే జగన్ బొమ్మ ఇంకా ఉంచారు అని ఎద్దేవా చేస్తున్నారని టీడీపీ నాయకులూ అంటున్నారు అధికారుల నిర్లక్ష్యం కారణంగా జగన్ బొమ్మ వాహానాలా పై ఇప్పటికి ఉందని వెంటనే తొలగించాలని కోరుతున్నారు.

## వాసవి ఫెర్టిలైజర్స్ షాపులో వివిధ పురుగు మందుల శాంపిల్స్ సేకరణ



**రామభద్రపురం , జూలై 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో శ్రీ వాసవి ఫెర్టి లైజర్స్ షాపులో శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు జరిపిన తనిఖీల్లో పలు అవకతవకలు బయటపడటంతో ఆ బృందం ఆదేశాల మేరకు శనివారం స్థానిక వ్యవసాయ అధికారులు వివిధ పురుగు మందులు,విత్తనాల నమూనాల శాంపిల్స్ సేకరించి ప్రయోగశాలకు పంపించ నున్నట్లు తెలిపారు. ఇక్కడ జరిగిన తనిఖీల్లో స్టాక్ రిజిష్టర్,అమ్మకం రసీదులు లేకుండా అక్రమ అమ్మకాలు జరుగు తున్నట్లు గుర్తించారు. అలాగే కొన్ని రకాల విత్తనాలు,పురుగుమందులు నాసిరకంగా ఉన్నట్లు,కాలం చెల్లిన సరుకులు విక్రయాల్లో ఉన్నట్లు కనుగొన్నారు.సుమారు 1.84 లక్షల విలువైన 44వేల 500 కేజీల విత్తనాలు,7.14 లక్షల విలువచేసే 914 లీటర్ల పురుగు మందులు నాసిరకంగా ఉన్నట్లు గుర్తించి వాటిని సీజ్ చేశారు. వీటి నాణ్యతా,ప్రమాణాలు ల్యాబ్ టెస్టుల ద్వారా నిర్ధారించి నిర్వాహకులపై తగు చర్యలకు సిఫారుసు చేస్తామని ఏవో వెంకటయ్య తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి



**బాడంగి, జూలై 6, మేజర్‌న్యూస్:** స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వచ్చిన రోగులు అందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు శనివారం ఎమ్మెల్యే బేబీ నాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మ నాయుడుతో కలిసి సిహెచ్సిని పరిశీలించారు ఆసుపత్రి గురించి సిహెచ్ సి చీఫ్ డాక్టర్ నాగేశ్వరరావు ను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రికి అవసరమైన పరికరాలు అన్నింటిని సమకూర్చడం జరుగుతుందని ఖాళీగా ఉన్న అవసరమైన వైద్యులు సిబ్బందిని కలెక్టర్ గారి తో మాట్లాడి నియమించడం జరుగుతుందని ఆయన అన్నారు రికార్డులు అన్ని పరిశీలించారు రోగులకు అవసరమైన మందులు నాణ్యమైన భోజనం మెరుగైన వైద్యమును వైద్యులందరూ సేవా దృక్పథంతో బాధ్యతగా భావించి అందించాలని ఆయన వైద్యులకు సూచించారు నూతనంగా నిర్మిస్తున్నటువంటి 50 పడకల ఆసుపత్రి భవనాలను పరిశీలించి త్వారీతీగతంగా నాణ్యంగా భవనం పూర్తి అవడానికి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్ల నుండి విద్య వైద్యం గాలికి వదిలేసిందని పారాది బ్రిడ్జి మరమ్మత్తులుకు గురవడంతో వాహనాలు దారి మళ్లింపు వలన నియోజకవర్గంలోని సుమారుగా 80 శాతం రహదారులు మరమ్మత్తులకు లోన్ అయ్యాయని కావున పారాది బ్రిడ్జి గొల్లాది గ్రామంలోని వేగావతి నదిపై వంతెన నిర్మాణాలు కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు వెంగలరాయి, తోటపల్లి ప్రాజెక్టు కాలువల ద్వారా నియోజకవర్గ రైతులందరి పంట పొలాలకుసాగునీరు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు గ్రోత్ సెంటర్ ను అభివృద్ధి చేసి నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవి బాబు. టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు వైస్ ఎంపీపీటు సింగిరెడ్డి భాస్కరరావు కార్యదర్శి ఎల్ సత్యం మాజీ ఎంపీపీ బి. త్రినాథ్, పెంట సత్యనారాయణ సర్పంచులు తెంటు చిరంజీవి రావు కండి రమేష్ ఎంపీటీసీ దేవరాపల్లి శ్రీనివాసరావు గుణుపూర్ శ్రీనివాసరావు అంబటి నాయుడు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువుల్లో పిల్లలు రాణించాలి పిల్లల పురోగతికి సహకరిస్తాం

### విద్యార్థులకు ప్రభుత్వ హిట్లర్ పంపిణీ కార్యక్రమంలో గ్రామ పెద్దల వెల్లడి

**పూసపాటి రేగ, జూలై 6, మేజర్‌న్యూస్:** పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ బృందం పిల్లలను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దితే పాఠశాల అభివృద్ధికి తన వంతు పూర్తి ఆర్థిక సహాయ సహకారాలను అందిస్తామని జనసేన నాయకుడు వందనాల అప్పలరాజు అన్నారు. మండలంలోని కొల్లాయి వలస ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ అందించిన విద్యా కిట్లను సర్పంచ్ పైడి సుజాత తో కలిసి జనసేన నాయకుడు వందనాల అప్పలరాజు విద్యా కిట్లను విద్యార్థులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన కొల్లాయి వలసలో 68 మంది విద్యార్థులతో చదువుతున్న పాఠశాలగా రెండో స్థానంలో నిలవడం గర్వనీయమన్నారు. ఉపాధ్యాయుల కృషితోనే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, అదేవిధంగా పాఠశాల పనితీరు కూడా ఉపాధ్యాయులు శ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు. ఇదే నెలలో ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ రావు పదవీ విరమణ చేస్తున్నందున ఒక పోస్టు ఖాళీ అవుతుందని, ఇప్పటికే అదనంగా మరో ఉపాధ్యాయుడు ఉండాల్సి ఉందన్నారు. రెండు పోస్టులు ఖాళీ వలన విద్యా ప్రమాణాలు దెబ్బతినే పరిస్థితి నెలకొందని ఈ విషయాన్ని ఎమ్మెల్యే లాకప్ మాధవి దృష్టి కూడా తీసుకు వెళ్లినట్లు అప్పలరాజు సభాముఖంగా తెలిపారు. ఇందుకుగాను ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించినట్లు గుర్తు చేశారు. పాఠశాల ప్రాంగణం కూడా చిన్నది కావడంతో




విద్యార్థులు ఆట స్థలం కోసం గ్రామ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వారిని ప్రోత్సహించేందుకు క్యాష్ ప్రైజెస్ అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. ప్రసాదరావు, సర్పంచ్ సుజాత, గ్రామ పెద్దలు అప్పలస్వామి, మధు, నరసన్న, బాబు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుని కారు దగ్ధం చేసిన దుండగులు



**రణస్థలం, జూలై 6, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం నారువ గ్రామంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ల అసిరయ్య కారును దుండగులు పెట్రోల్ పోసి దగ్ధం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఘటనా స్థలానికి వెళ్లి, అసిరయ్యను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నియోజకవర్గంలో కూటమి నాయకుల దాడులు పెరిగిపోతున్నాయని ఇటువంటి దాడులు జరగడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఈ దాడులకు మేము,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని,వీటిపై ఎస్పీ గారి దృష్టిలో పెడతామని, గత 20 ఏళ్లుగా ప్రశాంతంగా ఉన్న ఎచ్చెర్ల నియోజకవర్గంలోని కూటమి నాయకులు వచ్చిన నెలరోజుల్లోనే దాడులు విపరీతంగా పెరిగాయని అన్నారు. ఇటువంటి ఘటనలు మళ్ళీ జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు మిమ్మల్ని గెలిపించింది హామీలు అమలు చేయడానికే కాని దాడులు చేయడానికి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి,రణస్థలం మండలం ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్,ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి లంకలపల్లి ప్రసాద్,జడ్పీటీసీ టొంపల సీతారాం,జే.సి.యస్ ఇంచార్జి చిల్ల వెంకటరెడ్డి,వైస్ ఎంపీపీ రాయపురెడ్డి బుజ్జి,వైస్ ఎంపీపీ ప్రతినిధి మైలపల్లి కామరాజు,ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొర్లె శ్రీనువాసరావు,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకల శ్రీను, అల్లంపల్లి భాష,నారాయణ అప్పారావు, మహంతి సత్యనారాయణ,నారువ పంచాయతీ సర్పంచ్ కాటకుని దేవి,మెంటాడ పంచాయతీ సర్పంచ్ ప్రతినిది రెడ్డి, మెంటాడ పంచాయతీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామసూరి, పాల రాము,నిద్రబంగి సత్యం,ఆళ్ల కృష్ణ,బాకి అర్జున్, లంకలపల్లి శంకర్, కురిమిన సత్యం, లంకలపల్లి కైలేసు, నారువ, మెంటాడ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా ఏకలవ్య విగ్రహావిష్కరణ

**బాడంగి, జూలై 6, మేజర్‌న్యూస్:** ఏపీఎరుకల సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17 వ తేదీన తొలి ఏకాదశి, సందర్భంగా ఎరుకల కుల ఆరాధ్యుడు ఏకలవ్య జయంతి ని రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా ఘనంగా జరపాలి అని, అందులో భాగంగా విజయనగరం జిల్లా, కొత్త వలస మండలం, చింతల దిమ్మ గ్రామంలో ఏకలవ్య విగ్రహం ప్రతిష్ట చేసి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియుగిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మిడిసంధ్యారాణి, మరియు జిల్లా మంత్రి కొండపల్లిశ్రీనివాస్ చేతులు మీదగా ఆవిష్కరణ చేయడం జరుగుతుందని ఏపీ ఎరుకుల సేవా సంఘం ఉమ్మడి విజయనగరం జిల్లా అధ్యక్షులు పాలవలస గౌరు అన్నారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీనిని పండగ వాతావరణం లో ఘనంగా నిర్వహిస్తున్నాం అని ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితా కుమారి , మరియు బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యేబేబీ నాయన ను ఆహ్వానించాం అని వారు పాల్గొంటారని దీనిలో తనతో పాటు



ఏపీఎరుకల సేవా సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలపర్తి శ్రీనివాసరావు (సీడ్స్ ఇంజనీర్ ) పాలవలసపైడి తల్లి , నాయకులు, కుల పెద్దలు పాల్గొంటారు అని కావున ఉమ్మడి ఉత్తరాంధ్ర లోని ఎరుకల కులస్తులు అందరూ పాల్గొని ఈకార్యక్రమం జయప్రదం చేయాలి.

## ఎక్కడ ఉద్యోగ అవకాశం వచ్చిన వినియోగించుకోవాలి

### - ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్



**రణస్థలం, జూలై 6, మేజర్‌న్యూస్:** ప్రపంచంలో సాధ్యం కానిది ఏదీ లేదని ఎచ్చర్ల శాసనసభ్యులు మరియు ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ వ్యవస్థాపక చైర్మన్ నడుకుదుటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) పేర్కొన్నారు. శనివారం ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో జాబ్ మేళా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వ్యక్తి నిరాశ చెందకూడదని అన్నారు. ఉపాధి ఉద్యోగం ఎక్కడ వచ్చినా ముందుకు వెళ్లి ప్రధానంగా యువత ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఇష్టపడడం లేదని దానివల్ల వెనుకంజ వేస్తున్నారని వివరించారు. భారీ ఎత్తున జాబ్ మేళాలు నిర్వహించి నియోజకవర్గస్థాయిలో ప్రతి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని వివరించారు శిక్షణా సంస్థను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సిఎంఎఫ్ లేబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ జి.జగదీశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఫార్మ రంగానికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నందున దానికి అనుకూలమైన కోర్సులు చదువుకోవాలని వివరించారు. హైదరాబాద్, అచ్యుతాపురం, పరవాడ, పైడిభీమవరం పారిశ్రామిక అభివృద్ధి చెందుతున్నాయని రానున్న రోజుల్లో యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎంఎఫ్ డైరెక్టర్ ఐ.శ్రీనివాసరావు, రిక్రూట్మెంట్ హెడ్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇంటర్ సైన్స్ గ్రూపులు ఉద్యోగం చదువు వంటి ఉపాధి అవకాశాలు అనేక కంపెనీలు కనిపిస్తున్నాయని వివరించారు. ఐదు వందల మంది యువతీ యువకులు జాబ్ మేళాకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నడుకుదిటి తేజబాబు, ప్రిన్సిపాల్ శ్రీదేవి మహంతి, వైస్ ప్రిన్సిపాల్ ఎన్.సుధీర్ కుమార్, స్కూల్ ప్రెసిడెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విధులలో వున్నా ప్రభుత్వ ఉద్యోగుల పై దాడుల చేస్తే కొత్త చట్టం ప్రకారం 5 ఏళ్ళు వరకు జైలు సి ఐ ఉపేంద్ర

**లక్కవరపుకోట, జూలై 6, మేజర్‌న్యూస్:** విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల పై చాలాచోట్ల దాడులు జరుగు తున్నాయని ఇలా దాడులు చేసే వారిపై కొత్త చట్టం ప్రకారం కఠిన మైన శిక్షలు విధించడం జరుగుతుంది అని ఎస్ కోట సర్కిల్ సి ఐ ఉపేంద్ర అన్నారు శనివారం ఎల్ కోట ఎంపిడి ఓ ఆఫీస్ సమావేశ మందిరం లో జరిగిన అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు పలు సందర్భాలలో డ్యూటీ లో ఉన్న ఉద్యోగులను బెదిరించడము విధులకు ఆటంకం కలిగించడము బ్లాక్ మెయిల్ చేయడం వంటివి జరుగుతున్నాయని ఇటువంటి ఎవరు చేసినా ఐపీసీ సెక్షన్ 132 బి ఎం ఎస్ 221 అలాగే (1) ప్రకారం 2 నుంచి 5 ఏళ్ళు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు అలాగే మహిళలు చిన్న పిల్లలు వికలాంగులు కొత్త చట్టం ప్రకారం వాట్స్ అప్ ద్వారా కూడా పోలీస్లకు పిర్యాదు చేయవచ్చని వాటి పై రోజుల్లో పోలీసులు



దర్యాప్తు చేస్తారన్నారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ప్రసాద్ రావు ఎస్ ఐ గోపాల రావు ఎంపీడీఓ రూపేష్ డి టి రాజేశ్వర రావు ఈ ఓ పీ ఆర్ డి జ్ఞానేస్వర రావు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ

### గ్రామ సభలో రెవెన్యూ సిబ్బంది వెల్లడి



**తెర్లాం, జూలై 6, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎమ్మార్ అగ్రహారం కుమ్మరపేట రంగప్ప వలస గ్రామాల్లో కౌ లు రైతులకు గుర్తింపు కార్డులు జారీ కార్యక్రమం నిర్వహించారు శనివారం జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కౌ లు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తూ ప్రభుత్వ పథకాలకు అర్హులుగా గుర్తించేందుకు ఈ గ్రామ సభలువినియోగించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం కౌ లు రైతులకు అనేక రాయితీలు ప్రకటించడంతోనే అవి మీకు వర్తించేలా ఈ గ్రామ సభలో ఉపయోగపడతాయని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు అదేవిధంగా సచివాలయ వీఆర్వో సువ్వాడ నరసింహా నాయుడు అనేక సూచనలు సలహాలు అందించారు కార్యక్రమంలో వ్యవసాయ సహాధికారిణి గీత పలు శాఖలకు సంబంధించిన అనధికారులు కౌ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసు పై అనకాపల్లి డిఎస్పీ విచారణ



**రావికమతం, జూలై 6, మేజర్‌న్యూస్:** దళిత యువకుడు పై దాడికి సంబంధించిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును అనకాపల్లి డిఎస్పి అప్పలరాజు శుక్రవారం విచారణ నిర్వహించారు. మండలంలో మత్స్య పురంలో పెన్షన్ పంపిణీ పై విమర్శించారన్న అక్కసుతో మత్స్య పురం గ్రామానికి చెందిన దళితుడు మామిడి రాము చోడవరం నుంచి బైక్ పై స్వగ్రామానికి ఈనెల 4 న రాత్రి సమయంలో వెళుతుండగా గుమ్మలపాడు పారమ్మ చెరువు వద్ద చినపాచిల గ్రామానికి చెందిన పలువురు దాడి యువకులు దాడి చేశారని రాము ఫిర్యాదు చేశాడు అన్నారు. రావికమతం ఎస్సై ధనుంజయ నాయుడు ఈనెల 5న ఈ దాడి పై కేసు కూడా నమోదు చేశారన్నారు. దీనికి సంబంధించి దర్యాప్తులో భాగంగా ఇప్పటికే యాడికి పాల్పడ్డ ఐదుగురు నిందితులలో గుర్తించమని డీఎస్పీ చెప్పారు. ఇంకనూ దర్యాప్తు కొనసాగించాల్సి ఉందన్నారు.

## ప్రపంచ జూనోసిస్‌డే సందర్బంగా రేబిస్ టీకాలు వేసిన వైద్యులు



**లక్కవరపుకోట, జూలై 6, మేజర్‌న్యూస్:** మండలంలో శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం ( ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం) సందర్భంగా అన్ని పశువైద్య కేంద్రాలలో పెంపుడు జంతువులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ( కుక్క కాటు వ్యాక్సిన్) ఉచితంగా వేయడమైనది.ఆయా పసు వైద్యులు అద్వర్యం లో వేశారు లక్కవరపుకోట మండల కేంద్రం లో జరిగిన కార్యక్రమం లో 45 పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వెటర్నరీ డాక్టర్ కె గాయత్రీ ఆధ్వర్యం వేయడమైనది.ఈ సందర్భంగా ఆమె జంతువుల నుండి మనుషులకు మరియు మనుషుల నుండి జంతువులకు సంక్రమించే వ్యాధులను సంక్రమిత వ్యాధులు ( జూనోటిక్ వ్యాధులు) అని పిలుస్తారు..అని వ్యక్తి గత సుబ్రత పాటిస్తూ పెంపుడు జంతువులకు వ్యాధులు వస్తే తగిన జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు.

## యూరియా అందుజేత

**ఆముదాలవలస, జూలై 6, మేజర్‌న్యూస్:** కొర్లకోట గ్రామపంచాయతీలో ఖరీఫ్ సీజనకు యూరియాను శనివారం గ్రామంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా, పటాస్ అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు అన్నేపు భాస్కరరావు , ఆముదాలవలస నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ పేడాడ సూరప నాయుడు, సనపల అప్పలనాయుడు సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్, గొండు రవి,అన్నెపు చిరంజీవి,కూన మోహన్ మరియు సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొనడం జరిగింది.

## ఆదునిక బోధనా పద్ధతులు ద్వారా బోధన జరగాలి



**రామభద్రపురం, జూలై 6, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు ఆదునిక బోధనా పద్ధతుల ద్వారా బోధన జరిగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఉప విద్యా శాఖాధికారి మోహనరావు ఆదేశించారు. శనివారం పాత రేగ జెడ్పీ స్కూల్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు,హాజరు శాతం పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని రుచిగా శుచిగా మెను మేరకు అమలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. వంటకాలు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదుల్లో విద్యార్థులకు పలు పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. ఆదునిక బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత వెలుగులోకి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నేతాజీ మాజీ సైనికుడు



**వంగర, జూలై 6, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని గౌరవపూర్వకంగా కలిసిన నేతాజీ మాజీ సైనికులు అసోసియేషన్, విజయనగరం జిల్లా అధ్యక్షులు పెద్దింటి గుణాకర్ రావు,మరియు సెక్రటరీ శివ కుమార్, ట్రెజరర్,ఓ. ఎస్. పి. రావు, సిరిపురపు శ్రీనివాస్, గుప్తా, జె సి దాస్, కె ఎన్ రాజు, కమిటీ సభ్యులు సింహాద్రి నాయుడు, ఎం. గణపతి తదితరులు కలిసి నేతాజీ మాజీ సైనికుల అసోసియేషన్ కమిటీ సభ్యులు వారి సమస్యలను వివరించారు.

## గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షునిగా పల్ల అప్పన్న



**రణస్థలం, జూలై 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంకు చెందిన పళ్ళ అప్పన్నను గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులుగా ఎంపికయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షులు యశ్వంత్ అంబేద్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. తలపన్న గత కొంతకాలంగా అనేకమె నటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వలన పార్టీలో చురుగ్గా పాల్గొనడం వల్ల ఈ ఈ పదవిగ వరించింది.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి

**లక్కవరపుకోట, జూలై 6, మేజర్‌న్యూస్:** మండలం లోని జమ్మదేవి పేట కేంద్రంగా పని చేస్తున్న కొత్తవలస మహాత్మా జ్యోతి రావు పూలె బి సి బాలికల పాఠశాల లో సామాజిక సంస్కరసనోద్యమ కారుడు బాబు జగజ్జీవన్ రామ్ 38 వ వర్ధనతి ఉత్సవాన్నీ శనివారం పాఠశాల ఎచ్ ఎం యూ విజయకుమార్ అద్వర్యము లో గణముగా నిర్వహించారు ఈ సందర్భము జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం జరిగిన సమావేశం లో అయన జగజ్జీవన్ రామ్ జీవితమంతా సమాజ శ్రేయస్సు కోసమే త్యాగం చేసారని వలసవాదము సామ్రాజ్యవాదం కి వ్యతిరేకంగా ఉద్యమించిన వ్యక్తి అని కుల నిర్మూలన కోసం జరిగిన సామాజిక ఉద్యమం లో ప్రముఖ పాత్ర పోషించారని ఈయన పేరు అందుకే ఇప్పటికి చిరస్థాయి గా నిలిచి పోయిందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఎంపీ కలిశెట్టిని కలిసిన బొబ్బిలి టిడిపి నాయకులు



**బొబ్బిలి, జూలై 06 , మేజర్‌న్యూస్:** పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన తొలిసారిగా విజయనగరం జిల్లాకి విచ్చేసిన శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు ని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన తరఫున బొబ్బిలి టిడిపి నాయకులు అభినందించారు. ఈ మేరకు శనివారం మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు, మూడవ వార్డు కౌన్సిలర్ బొత్స సురేష్, 13వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొట్ట శివ, బొబ్బిలి మండల ప్రెసిడెంట్ వాసిరెడ్డి సత్యనారాయణ, కలవరాయి ఎక్స్ ఎంపీటీసీ గుల్ల హరికృష్ణ, రంగరాయపురం ఎంపీటీసీ చొక్కాపు నారాయణరావు, ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంపీ కి మన బొబ్బిలి వీణ బహూకరించి దుస్సాలువతో సత్కరించడం జరిగింది.

## ఎంపీ కలిశెట్టి ఘన స్వాగతం



**పూసపాటిరేగ, జూలై 6, మేజర్‌న్యూస్:** మండలంలోని చోడమా అగ్రహారం జాతీయ రహదారిపై ఢిల్లీ నుంచి వచ్చిన ఎంపీ కలిసెట్టు అప్పలనాయుడు కు తెదేపా నాయకులు శనివారం రాత్రి ఘన స్వాగతం పలికారు. ఎంపీ అప్పలనాయుడు కు భారీ క్రేన్ తో గజమాలను ఏసి తెదేపా నాయకులు ఆనందాన్ని పంచుకున్నారు. రహదారి పక్కన వేసిన సభలో భారీ కేకును ఎంపీ చేతుల మీదుగా కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అప్పలనాయుడు మాట్లాడుతూ తాను ఎన్నికల ప్రచార సమయంలో ప్రతి గ్రామం రాలేకపోయినప్పటికీ తనమీద తెదేపా పార్టీ కూటమి మీద ఉన్న అభిమానంతో ఓట్లు వేశారని, ఎంపీగా తన్ను ఢిల్లీ పార్లమెంటుకు పంపించడం ఆనందంగా ఉందన్నారు. ఈ విషయంలో ప్రతి కార్యకర్త నాయకునికి తనపై ఉంచిన అభిమానాన్ని మరిచిపోలేనన్నారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాలను సందర్శించి గ్రామాల పురోభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా అప్పలనాయుడు తెలిపారు. ఇదే సమయంలో కొందరు అవును చూసుకొని తెదేపా నాయకులు పిల్ల లక్ష్మీనారాయణ, అప్పల నరసయ్య వద్ద ఉన్న పరసలను కొట్టేయడం గమనార్హం. ఎంపీ కి స్వాగతం పలికిన వారిలో చిన్నం నాయుడు, శంకరరావు, తమ్మి నాయుడు, విక్రమ్ జగన్నాథం , భారీ ఎత్తున పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంశధార పూడికి తీత పనులను పరిశీలించిన డి ఈ శ్రీకాంత్



**సంతబొమ్మాళి, జూలై 6, మేజర్‌న్యూస్:** మండలంలో మర్రిపాడు పంచాయతీ కి వచ్చే వంశధార 16ఆర్ ఛానల్ పూడికతీత పనులు టెక్కలి ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు మండల మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్న విషయం విధితమే. ఈ క్రమంలో పనులు జరుగుతున్న తీరును డిఈ శ్రీకాంత్, జె ఈ భాస్కరరావు శనివారం పరిశీలించి రైతులకు చివరి ఆయకట్టు వరకు అత్యంత వేగంగా నీరందేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని దానిలో భాగంగా 16 ఆర్ పుడితేత పనులు అతివేగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## గురుకుల పాఠశాలలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం




**పాతపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** పాతపట్నం గురుకుల పాఠశాలలో 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ నందు మిగిలి ఉన్న సీట్ల గాను (09.07.2024) మంగళవారం నాడు భర్తీ చేయునట్లు ప్రిన్సిపల్ వి.అర్చన తెలిపారు. 5వ తరగతికి సంబంధించిన సీట్లను లాటరీ రూపంలో కేటాయించడం జరుగుతుందని అదేవిధంగా ఇంటర్మీడియట్ కు మార్కుల ఆధారంగా అంతేకాకుండా మొదటిగా పరీక్ష రాసిన వారికి ప్రాధాన్యత ఇచ్చి సీట్లు కేటాయించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సోమవారం లోపు అప్లికేషన్ ఇవ్వవలసిందిగా ఆమె తెలిపారు. ఇతర వివరాలకు 8096613777 కాల్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు.

# బాడంగి మండలంలోని సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కారం చేస్తాను

**బాడంగి, జూలై 6, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ సమస్య అయినా యుద్ధ ప్రాతిపదికన పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భోగి గౌరి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశమునకు ఎమ్మెల్యే బేబీ నాయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేయడానికి ప్రజలంతా అఖండ విజయాన్ని తనకు అందించినందుకు ప్రజలందరూ ఆయన ధన్యవాదాలు తెలిపారు మండలంలోని అన్ని శాఖల అధికారులతో కొద్దిరోజుల్లో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని గ్రామాల్లో గల సమస్యలను రివ్యూ ద్వారా తెలుసుకొని ముఖ్యమైన సమస్యలను యుద్ధ ప్రాతిపదికను వెంటనే పరిష్కారం చేస్తాను అని దీర్ఘకాలిక సమస్యలను దశలువారిగా పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు రక్షిత మంచినీటి ట్యాంకు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని గ్రామాల్లో కాలువలు పూడికతీత బీజింగ్ వేసి పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని ఆయన అధికారులకు సూచించారు మండలం అంతా త్రాగునీరు ఇంటింటికి అందేటట్లు యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలని అధికారులకు ఆయన ఆదేశించారు నెలల తరబడి వన్ బి రాకపోవడం వలన వైద్యం విద్య వివాహాలు కుటుంబ ఖర్చులు కోసం రైతులు భూములు క్రయ విక్రయాలు కు ఆటంకం కలుగుతుందని వెంటనే ఈ సమస్యను పరిష్కారం చెయ్యాలని తాసిల్దార్ రాజారావును గజరాయనవలస ఎంపిటిసి పాలవలస గౌరు కోరారు తెంటువలస గ్రామ



సర్పంచ్ టీ చిరంజీవి రావు ఒక వ్యక్తికి రేషన్ కార్డు ఇవ్వడం లేదని దీనివలన నిరుపేదలు ఇబ్బంది పడుతున్నారని దీనిని తప్పనిసరిగా పరిష్కారం చేయాలని ఆయన కోరారు రేషన్ షాపుల్లో తూకంలో ప్రమాణాలు పాటించాలని రేషన్ షాపుల్లో ఇచ్చే వస్తువులు వివరాలు కూడా ముందుగా పత్రికల ద్వారా ప్రజలకు తెలియపరచాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వారితోపాటు జడ్పిటిసి పెద్దింటి రామారావు వైస్ ఎంపీపీ లు బి రమేష్ నాయుడు సింగిరెడ్డి భాస్కరరావుఎంపీడీవో ఆంజనేయులు అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం ఎంపీ కలిశెట్టికి ఘనస్వాగతం



**రణస్థలం, జూలై 6, మేజర్‌న్యూస్:** విజయనగరం పార్లమెంట్ సభ్యునిగా ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో విజయం సాధించి పార్లమెంటు సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కు విశాఖపట్నం విమానాశ్రయం నుంచి ఎచ్చెర్ల నియోజకవర్గం వరకు అడుగడుగునా కూటమి నాయకులు టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు విజయనగరం శ్రీకాకుళం జిల్లాలనుంచి భారీ ఎత్తున స్వాగతం పలకడానికి తరలివచ్చారు. విజయనగరం పార్లమెంట్ కి చెందినటువంటి నాయకులు, కార్యకర్తలు దారి పొడవునా పుష్పత్యాలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం నాతో వలస మీదగా విజయనగరం చేరుకొని మాజీమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు బంగ్లాకి చేరుకోగా అక్కడ నేతలంతా ఎంపీ కలిశెట్టి ఘనంగా సత్కరించారు. అక్కడ నుంచి పైడి భీమవరం కోస్ట్ మీదగా రణస్థలం చేరుకున్నారు. ధన స్థలములో కూటమి నేతలు అభిమానులు కలిశెట్టికి బ్రహ్మరథం పెట్టారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ విజయనగరం పార్లమెంటుకు మరింత కృషి చేస్తానని , సాగునీరు తాగునీరు, విద్య, వైద్యము, రోడ్లు, ఉపాధి అవకాశాలుపై కృషి చేస్తానని అన్నారు. తనకు ఎంపీగా అవకాశం ఇచ్చినటువంటి విజయనగరం పార్లమెంటు ప్రజలందరికీ రుణపడి ఉంటానని అన్నారు. స్వాగతం పలికిన వారిలో టిడిపి శ్రీకాకుళం జిల్లా పూర్వ అధ్యక్షులు చౌదరి బాబ్జి, బిజెపి రాష్ట్ర నాయకులు పైడి వేణుగోపాల్, జనసేన నాయకులు బాడాన జనార్దన్ రావు, బిజెపి కో కన్వీనర్ సంపత్ రావు నాగేశ్వరరావు, బెందు మల్లేశ్వరరావు, వావిలాపల్లి రామకృష్ణ, ఎందుకు భువనేశ్వర్ రావ్, పైడి నూకరాజు, గురు జగదీష్, పైడి హరికృష్ణ, ముప్పిడి సురేష్, డి జి ఎం ఆనందరావు, బాల బొమ్మల వెంకటేశ్వరరావు, వాసు నాయుడు, పైడి అన్నమ నాయుడు, పిసిని జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి వ్యవస్థను ఐదేళ్ళ పాటు గాలికి వదిలేసారు

### జనసేన జిల్లా కార్యదర్శి పల్లి కోటేశ్వరరావు



**కోటబొమ్మాళి, జూలై 6, మేజర్‌న్యూస్:** సాగునీటి వ్యవస్థను ఐదేళ్ళ పాటు వైకాపా ప్రభుత్వం గాలికొదిలేయడంతో రైతుల పాలిట శాపంగా మారిందని జనసేన జిల్లా కార్యదర్శి పల్లి కోటేశ్వరరావు అన్నారు.ఆయన శనివారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ వైకాపా హయాంలో వంశధార కుడి, ఎడమ ప్రధాన కాలువల్లో తట్టెడు మట్టితీసిన పాపాన పోలేదని, రెండేళ్ల కిందట ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన విద్యుత్తు నియంత్రికలు చోరీకి గురయ్యాయని, తొలుత చిన్నసాన ఎత్తిపోతల పథకం వద్ద నియంత్రకలోని రాగి, అయిల్ చోరీకి గురైందని, తర్వాత నారాయనవలస, తొగిరి, మదనగోపాలనురం, సుభద్రాపురంలో ఒకేసారి సామాగ్రిని ఎత్తుకెళ్లారన్నారని, గత నెలలో సౌడాం వద్ద రాగి, అయిల్ దొంగిలించారని, దీనిపై ఏపీఎస్ఐడీసీ అధికారులు పిర్యాదు చేసిన స్పందన లేదన్నారు. జిల్లాలో వైకాపా నుంచి ఇద్దరు మంత్రులు, సభాపతి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఉన్నా ఈ చోరీలను పట్టించుకోలేదని, కనీసం ఆరా తీసిన పరిస్థితి కనించలేదని ఆయన ఆరోపించారు. రైతులు చెప్పకముందే వారి సమస్యలు ముందే గుర్తించి వాటిని పరిష్కరించి రైతులకు న్యాయం చేసిన నాయకుడు రాష్ట్ర వ్యవసాయమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుయని అన్నారు. అస్తవ్యస్తంగా మారిన వ్యవస్తను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం, అచ్చెన్నాయుడు శ్రీకారం చుట్టారని ఇప్పటికే వంశదార ప్రధాన కాలువల్లో శివారు ప్రాంతాలకు సాగునీరందించే లక్ష్యంగా జంగిల్ క్లియరెన్స్. ప్రస్తుత అవసరాలకు సంబందించి రూ. 90 లక్షలతో పనులు ప్రారంభించారన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ట్రాన్స్‌పారాల మరమ్మతులు, కొత్తవి ఏర్పాటుకు రూ. 78.85 లక్షలు మంజూరు చేసినట్లు శు క్రవారం ఉత్తర్వులు జారీ చేశారని దీంతో ఈ యేడాది రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందుతుందన్నారు.

# పెంపుడు కుక్కలన్నిటికీ రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

### ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు



**పాతపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల ఆవరణలో పెంపుడు కుక్కలన్నిటికీ రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్టు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు తెలిపారు. ఈ అవకాశాన్ని కుక్కల్ని పెంచుకుంటున్న వారందరు వినియోగించు కోవలసిందిగా ఆయన కోరారు. నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా జంతువులు మరియు పక్షులు నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారు, ఇటువంటి జూనోటిక్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. మనకు ఎంతో ఇష్టమైన కుక్కల నుండి రేబిస్ వ్యాధి, పశువుల నుండి క్షయ బ్రూస్లోసిస్, గొర్రెలు మరియు మేకల నుండి ఆంత్రాక్స్ మరియు కోళ్ల నుండి బర్డ్ ఫ్లూ మొదలగు జూనోటిక్ వ్యాధులు మనుషులకు సంక్రమిస్తున్నాయి. రేబిస్ వ్యాధి సోకిన కుక్కలు మనుషులకు కరవడం వల్ల ఈ వ్యాధి మనుషులకు సంక్రమిస్తుంది. మనుషుల్లో రోగ లక్షణాలు:-నీళ్లను చూసి భయపడడం, శరీర కండరాలలో విపరీతమైన నొప్పి మరియు ప్రవర్తనలో మార్పు. ఈ వ్యాధి ముదిరిన తర్వాత శ్వాస తీసుకోవడం కష్టం అవడం వారం రోజుల్లో చనిపోవడం జరుగుతుంది. ఒకసారి వ్యాధికారక వైరస్ మనిషి శరీరంలో నరాల్లో ప్రవేశించినట్లయితే వ్యాధి సోకకుండా కాపాడడం కష్టం దీనిపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.

# ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### - 66 పెంపుడు జంతువులకు టీకాలు
### - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు

**కోటబొమ్మాళి, జూలై 6, మేజర్‌న్యూస్:** జంతువుల నుంచి మనుషులకు సోకే ప్రాణాంతకమైన వ్యాధులు ప్రబలకుండా చేయటం చాలా ముఖ్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. శనివారం ఆయన ప్రపంచ జోనోసిన్ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, పశుసహాయ సంచాలకులు డాక్టర్ మందా లోకనాథంలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి పశువుల ఆసుపత్రిలో 64 పెంపుడు కుక్కలకు రెండు పిల్లులను జూనోటిక్ వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోనోసిన్ దినోత్సవం అంటే జంతువుల నుంచి మనుషులకు అలాగే మనుషులు నుంచి జంతువులకు సోకే వ్యాధుల నివారణ చర్యలు, టీకాలు వేయటం అని, పాణాంతక వ్యాధుల్కెన ర్యాబీస్, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ర్యాబిస్ వ్యాక్సిన్ మొట్ట మొదటిగా 1885 సంవత్సరంలో జూల్కై 6వ తేదీన లూయిస్ పాశ్చర్ సైంటిస్ట్ మనుషుల్లో 9 ఏళ్ళ



బాలుడిపై ప్రయోగించి ఘన విజయం సాధించారన్నారు. ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రభల కుండ పశుసంవర్ధకశాఖ తక్షణ చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. అలాగే ఈ వ్యాధులు ప్రభలకుండా గ్రామాల్లో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్, వెటర్నరీ అంబులెన్స్ డాక్టర్ పైల మైత్రి, రోహిత్, శాంతారావు, ధర్మారావు మరియు మండల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులు వాడాలి



**మెలియాపుట్టి, జూలై 6, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం జోడూరు మరియు గంగరాజపురం గ్రామాలలో రైతు సేవ కేంద్రంలో రైతులకు కౌలు రైతుల అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి దాన కర్ణుడు మాట్లాడుతూ కవులు దారు కార్డులు తీసుకున్న ప్రతి కౌలుదారుకు ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు అందుతాయని తెలియజేశారు.కౌలు దా రు కార్డు తీసుకున్న రైతులు పంట నమోదు, పంటల బీమా, విత్తనాలు మరియు ఎరువులు తీసుకోవడానికి,ధాన్యము మద్దతు ధరకు విక్రయించుకో వటానికి, ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే పంట నష్టపరిహారము, అలాగే రుణ సదుపాయం పొందవచ్చునని తెలియజేశారు . రైతులకి 2023 సంవత్సరంలో తీసిన భూసార పరీక్ష ఫలితాలను అందజేశారు. భూసార పరీక్ష ఆధారంగా పొలాలకు రైతులు ఎరువులు ఉపయోగించాలి అని తెలియజేశారు .అలాగే సేంద్రియ కర్బనం తక్కువగా ఉన్నందువల్ల ప్రతి రైతు విధిగా సేంద్రియ ఎరువులను భూసారము నిమిత్తం వాడుకోవాలని కోరారు. రైతులకి ప్రస్తుత పరిస్థితుల్లో కలుపు యాజమాన్యం అలాగే ఎరువుల యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో మారేడు కోట, గంగరాజుపురం సర్పంచులు భాగ్యం,శంకర్రావు, టిడిపి నాయకులు జీరు కృష్ణారావు, బూర్లె శ్రీను, ఢిల్లీ రావు, వీఆర్వో అప్పలనాయుడు, అన్నాజీ రావు ,వీఏఏలు సర్వాణి ,సూర్య, రైతులు పాల్గొన్నారు.

## మద్దువలస గురుకులంలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

### ప్రిన్సిపాల్

**వంగర, జూలై 6, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని మద్దువలస డా బి. ఆర్. అంబేద్కర్ గురుకుల (బాలికలు) కాలేజీలో 2024-25విద్యా సంవత్సరానికి గానూ మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కాలేజి ప్రిన్సిపాల్ పి.పద్మావతి కోరారు. 5వ తరగతి, ఇంటర్మీడియట్ నందు మిగిలి ఉన్న సీట్లు గాను అప్లై చేయాలనికోరారు. ఈనెల 9 మంగళవారం నాడు భర్తీ చేయునట్లు ఆమె తెలిపారు. 5వ తరగతికి సంబంధించిన సీట్లను లాటరీ రూపంలో కేటాయించడం జరుగుతుందని, అదేవిధంగా ఇంటర్మీడియట్ కు మార్కుల ఆధారంగాను, అంతేకాకుండా మొదటిగా పరీక్ష రాసిన వారికి ప్రాధాన్యత ఇచ్చి సీట్లు కేటాయించడం జరుగుతుందని ఆమె తెలిపారు ఆసక్తి ఉన్నవారు సోమవారం లోపు అప్లికేషన్ కాలేజీ (పాఠశాల)కు వచ్చి ఇవ్వవలసిందిగా ఆమె తెలిపారు.

## అతిసారంతో బాధపడుతున్న కస్తూరిభాగాంధీ పాఠశాల విద్యార్థినులు

### 20 మంది విద్యార్థినిలకు ఆసుపత్రిలో చికిత్స



**కోటబొమ్మాళి, జూలై 06, మేజర్‌న్యూస్:** మండలకేంద్రలో గల కస్తూరిభాగాంధీ ప్రభుత్వ పాఠశాలలో పలువురు విద్యార్థినులు అతీసారం వ్యాధికి గురయ్యారు. ఈ మేరకు తిలారు ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు డాక్టర్ మనీష, హెత్త్ అసిస్టెంట్ ఎస్. యోగేశ్వరరావులు సిబ్బందితో కలిసి పాఠశాలలో రెండురోజులుగా వైద్య శిభిరం నిర్వహించినప్పటికి అతీసారం అదుపులోకి రాకపోవడంతో అతీసారంలో బాదపడుతున్న విద్యార్థులు వ్యాధి తీవ్రతరం కావడంతో వీరిని స్థానిక సామాజికి అసుపత్రికి తరలించారు. అయితే విద్యార్థినులు కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం వల్లనే అతీసారం ప్రభలిందని వైద్యులు తెలిపారు. పాఠశాలలో 280 విద్యార్థినిలు ఉన్నప్పటికీ ఇమ్యూనిటి తక్కువగా ఉన్న డి. ప్రియ, ఆర్.బాసిత, డి. ఉమా, జి. జగదీ, బి.జోసిత, వై. మేఘన, ఎస్. త్రిష, శారణ్య, సోనియాలతో పాటు 20 మంది విద్యార్థులు గత రెండురోజులుగా అసుపత్రి చికిత్స పొందుతున్నారు. వీరికి జీసీడీవో ఎస్.నీరజ విద్యార్థినిలను పరామర్శించారు. కాగా పాఠశాలలో మంచినీరు ట్యాంకు శుభ్రపర్చకపోవడం, పాఠశాల పరిసర ప్రాంతాలు శుభ్రంగా లేకపోవడం, నాణ్యమైన ఆహారం అందికపోవడం వల్లనే తమ పిల్లలు ఈ వ్యాధి బారిన పడ్డారని తల్లిదండ్రులు ఆసుపత్రి వద్ద లబోదిబోమంటున్నారు. దీనిపై అధికారులు స్పందించి విద్యార్థులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు.

## రోడ్డుపై డీజే ఓవరాక్షన్

### -కాలువలో పడిన ఆవు
### -సుమారు 15 గంటలు నరకయాతన పడిన మూగజీవి



**పాతపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** పాతపట్నం జాతీయ రహదారిపై డీజేలు ఓవరాక్షన్ ఈ మధ్య చాలా ఎక్కువ అయ్యాయి. ప్రతి చిన్న పంక్షన్ కు డీజేలు బుక్ చేసుకొని రోడ్డు ఎక్కేస్తున్నారు. జాతీయ రహదారిపై అనుమతి లేకపోయినా గంటలు కొద్దీ భారీ సౌండుతో ప్రయాణికులకు,ప్రజలకు ఇబ్బందులకు గురిస్తేస్తున్నారు. ట్రాఫిక్ కు అంతరాయం చేస్తున్నారు. సౌండుతో వృద్దులు నరకయాతన పడుతున్నారు. ఇది ఇలాఉంటే మొన్న రాత్రి డిజెతో యవకులు రోడ్డుపై ఓవరాక్షన్ చేసారు. మద్యం మత్తులో పటాసులు రోడ్డుపై పడుకున్న ఆవులపై వేశారు. అందులో ఒక ఆవు రోడ్డు పక్కనున్న కాలువలో పడి రాలేక సుమారు 15 గంటలు పాటు నరకయాతన పడింది. స్థానికులు కాలువలో పడిన ఆవును చూసి పంచాయతీ కార్యాలయానికి సమాచారం అందజేశారు. వెంటనే సర్పంచ్ ప్రతినిధి జోగారావు,సిబ్బంది,స్థానికులు కలిసి సుమారు గంట శ్రమించి అవును బైటకు తీసి ఆవు ప్రాణాన్ని కాపాడారు.

## పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించరాదు

### ఏ ఎం వి ఐ.. జి సత్యనారాయణ



**పార్వతీపురం, జూలై 6, మేజర్‌న్యూస్:** రవాణా వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులు నేర్పించి ప్రమాదాలు కొని తెచ్చుకో రాదని నిబంధనల మేరకు రాకపోకలు సాగించాలని లేనిపక్షంలో అపరాధ రుసుములు విధించడంతోపాటు ప్రభుత్వ చర్యలు ఉంటాయని వాహన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి సత్యనారాయణ, ప్రజా రవాణా సంస్థ డిపో మేనేజర్ ఇ ఎస్ కె దుర్గ లు హెచ్చరించారు. శనివారం కొమరాడ మండలం కోనేరు వారపు సంతలో అధిక రద్దీతో పోతున్న ఆటోలు కేవలం పట్టుకుని అపరాధసములు విధించడంతోపాటు వాహన చోదకులకు నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం సిట్టింగ్ మేరకు ప్రయాణికులను ఎక్కించుకుని రాకపోకలు సాగించి ప్రమాదాలను నివారించాలని అలా కాకుండా అధికలోడుతో వెళ్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే ప్రయాణికులకు కూడా సురక్షిత సుఖప్రదమైన ప్రయాణం మేలని ఐదు నిమిషాల తొందరపాటుకు ప్రమాదకరమైన ప్రయాణాలు చేయవద్దని హిథ బోధ చేశారు.

## పేదాలకు నిత్యవసర సరుకుల దానం



**లక్కవరపుకోట, జూలై 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రము లో గల శ్రీ వీరభద్ర స్వామి ఆలయం లో శనివారం మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు అయిన అక్కా జోస్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యము లో భక్తులు నిర్వహించారు ఈ సందర్భంగా ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులను గ్రామానికి చెందిన పేదవానికి అందజేశారు ఈ రోజు శివ పూజ నిర్వహించడము తో పాటు పేదవానికి దాదర్మాలు చేస్తే ఆ శివుని అనుగ్రహం లభిస్తుంది అని అయన తెలిపారు.